

నిష్పక్షపాత వార్తల నిజరూపం

21st ANNIVERSARY 2004-2025 పసిపంటాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 04-07-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 84 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# "జూబ్లీ" పై ఎగిరేది ఎవరి జెండా!







# బరిగీసి గెలిచేదెవరు!




- పాలక పక్షం కావడం కాంగ్రెస్ కు అనుకూలమా?
- మూడేళ్ల కాలానికి ప్రజలు కాంగ్రెస్‌కు జై కొడతారా?
- అభివృద్ధి ఓటు వేసి కాంగ్రెస్ కు మద్దతు పలుకుతారా?
- హైడ్రా ప్రభావం కాంగ్రెస్ కు అనుకూలమా? వ్యతిరేకమా?
- జూబ్లీ హిల్స్ గెలవడం కాంగ్రెస్ కు ప్రతిష్టాత్మకమే
- ఈ ఎన్నిక గెలిస్తే కాంగ్రెస్ తిరుగుండదు
- కాంగ్రెస్ కు వలసలు వరదలా వస్తాయి
- సీఎం. రేవంత్ రెడ్డి నాయకత్వం మరింత బలపడుతుంది.
- మరో పదేళ్ల దాక కాంగ్రెస్ కు బలం చేకూరుతుంది
- బీఆర్ఎస్ చేసే ప్రచారం అసత్యమని తేలుతుంది
- అధికారమంతా కేంద్రీకృతం చేసుకునే అవకాశం కూడా వుంది



- బీఆర్ఎస్‌కు సానుభూతి కలిసొస్తుందా?
- ప్రభుత్వం మీద చేస్తున్న దుష్ప్రచారం పని చేస్తుందా?
- ప్రజల్లో బీఆర్ఎస్ కు ఆదరణ వుందా?
- పార్లమెంటు ఎన్నికల ఫలితమే పునరావృతమౌతుందా?
- బీఆర్ఎస్‌కు ఈ గెలుపు జీవన్మరణ సమస్య
- జూబ్లీ హిల్స్ గెలవకపోతే గులాబీ మనుగడ చాలా కష్టం.
- ఫోన్ ట్యాపింగ్, ఇతర కేసులన్నీ నిజమని బలపడుతుంది జనం నమ్మకం
- ఇప్పటికీ కంటోన్మెంట్ కోల్పోయారు.
- అక్కడ సానుభూతి ఏ మాత్రం పని చేయలేదు
- జూబ్లీ హిల్స్ లో కూడా పని చేస్తుందన్న నమ్మకం బీఆర్ఎస్‌లోనే కనిపించడం లేదు.

- జూబ్లీ హిల్స్ కమలం వికసించాలని చూస్తోంది
- బీజేపీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం వుంది
- జాతీయ రాజకీయ నాయకులను రంగంలోకి దింపే ఆస్కారం వుంది

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రంగంలోకి దిగితే గాని గండామా, సుడిగుండమా తెలుస్తుందనేది ఓ సామెత. ఇప్పుడు జూబ్లిహిల్స్ ఎన్నిక విషయంలోనూ అన్ని పార్టీలదీ అదే పరిస్ధితి కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏ పార్టీ జెండా ఎగుతుందనేది ఉత్కంఠగామారింది. అన్ని పార్టీలు ఉప ఎన్నిక విషయంలో సై అంటే సై అన్నట్లే వున్నాయి. కాని లోలోప మాత్రం ఎంతో కొంత భయం కూడా పార్టీలకు వున్నట్లు కనిపిస్తోంది. సుమారు ఏడాది తర్వాత వస్తున్న ఎన్నిక కావడం కూడా గమనార్హం. ఈ మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగినా ఇంత ఉత్కంఠ నెలకొనలేదు. కాని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మాత్రం అందరికీ అంచచనాలున్నాయి. అందరికీ భయాలున్నాయి. అయితే పాలకపక్షం కాంగ్రెస్ గెలిచేందుకు కొంత సులువుగా వాతావతరణం కనిపిస్తోంది. ఎందుకంటే హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రాంతం రాజకీయ,సామాజిక,ఆర్ధికపరమైన సమస్యలు పెద్దగా చూసే నియోజకవర్గం కాదు. అక్కడి ప్రజలకు, ఇతర ప్రాంతాల ప్రజల జీవన విధానానికి కూడా కొంత తేడా వుంటుంది. సుమారు సగం మంది ప్రజలకు అసలు ఈ ప్రపంచంతోనే సంబంధం లేన్నట్లు జీవితం వుంటుంది. రాజకీయాలతో సంబంధం లేని జీవితాలు గడిపే కుటుంబాలుకూడా చాల వుంటాయి. అందువల్ల ప్రజలు ఎటు వైపు మొగ్గు చూపుతారని చెప్పడం కొంత కష్టం. అందుకే అదికారంలో వున్న కాంగ్రెస్ పార్టీకి లాభం జరుగుతుందన్న అంచనాలు కూడ వున్నాయి. పైగా సార్వత్రిక ఎన్నికలు మూడేళ్లకుపైగా సమయం వుంది. అప్పటి వరకైనా నియోజకవర్గం అభివృద్ధి కోరుకునే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేస్తారని చెప్పడంలో సందేహం లేదు. ఇలాంటి సమయాల్లో సహజంగా ప్రజలు అభివృద్ధి కావాలనే కోరుకుంటారు. ఒక వేళ ప్రతిపక్షానికి ఓటు వేసినా, ఏ చిన్న సమస్య పరిష్కారానికైనా మళ్లీ అధికారంలో వున్న కాంగ్రెస్‌పార్టీ నాయకుల వద్దకే వెళ్లాల్సివుంటుంది. అప్పుడు ఓటెందుకు వేయలేదన్న ప్రశ్నలు కూడా వారి నుంచి ఎదురౌతాయి. అందుకే సహజంగా ఉప ఎన్నికలు వచ్చినప్పుడు అధికార పార్టీలే ఎక్కువ మేలు జరిగిన సందర్భాలే అదికంగా వుంటాయి. జూబ్లీ హిల్స్‌లో హైడ్రా ప్రభావం ఏమైనా వుంటుందా? సందేహం మాత్రం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మాత్రం ప్రజలు పూర్తిగా నూటికి నూరుశాతం హైడ్రాకు మద్దతు తెలిపినట్లే అనుకోవాల్సి వుంటుంది. అది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనకు, ఆయన దూకుడుకు మరింత ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఏ నాయకుడికైనా సరే ప్రజల మద్దతు మాత్రమే కొండంత బలమౌతుంది. ఇక్కడ కూడా అదే జరిగితే మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వానికి మరో పదేళ్ల వరకు తిరుగుండని చెప్పడంలో సందేహం లేదు. అందువల్ల ఈ ఎన్నిక గెలుపు అనేది అటు పార్టీకే కాదు, ఇటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూడా ఎంతో ప్రతిష్టాత్మకమే అనిచెప్పాలి. ఈ ఉప ఎన్నిక గెలిస్తే ఇక కాంగ్రెస్‌కు ఎదురుండదు. కాంగ్రెస్ నాయకుల జోష్‌కు తిరుగుండదు. వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమౌతుంది. నాయకులకు మరింత నమ్మకం ఏర్పడుతుంది. ఊ అంటే ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే అంటూ బిఆర్ఎస్ చెప్పే లేనిపోని సర్వేలన్నింటికి చరమగీతం పాడినట్లైవుంది. మూడేళ్ల దాకా ఇక బిఆర్ఎస్ నోరు తెరవకుండా అవుతుంది. 2005 జిహెచ్ఎంసి ఎన్నికల్లో కనీసం పోటీ చేయని పరిస్తితి బిఆర్ఎస్‌కు మరోసారి వస్తుంది. ప్రతిపక్ష బిఆర్ఎస్ నుంచి వలసలు వరదల్లా వస్తాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక అనేది పార్టీ అభ్యర్ధికే కాకుండా ప్రభుత్వానికి పరీక్ష అనుకొని పనిచేయాల్సి వుంటుంది. జూబ్లీహిల్స్ సీటు గెల్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేకపోయినా, ఎంతో కొంత ఇబ్బందికరమే అవుతుంది. ముఖ్యంగా సిఎం. రేవంత్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న వారికి ఒక దారి దొరికినట్లైవుతుంది. ఆ అవకాశం స్వపక్షానికి గాని, ప్రతిపక్షానికి గాని ఇవ్వకూడదదంటే ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ కైవసం చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి నాయకత్వం మరింత బలపడాలంటే ఆయన బలం కొండంత పెరగాలంటే పార్టీ నాయకులందరూ శ్రమించాల్సిన అవసరం వుంటుంది. అధికార యంత్రాంగమంతా చేతుల్లో వుంటుంది. ఎమ్మెల్యేలు, మంత్రులంతా అక్కడే వుంటారు. జిల్లాల నాయకత్వాలను కూడా ఈ ఎన్నికల ప్రచారానికి వినియోగించుకొని గెలవాల్సిన అవసరమైతే వుంది. అంతే కాకుండా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మీద చేస్తున్న ఆరోపణలన్నీ అసత్య ప్రచారాలని కూడా తిప్పి కొట్టేందుకు వీలు కల్పించినట్లైవుంది. కాలు దువ్వే గులాబీకి రేకులన్నీ రాలిపోయాతాయన్న భయం ఏర్పడుతుంది. ఇక బిఆర్ఎస్ విషయానికి వస్తే ఆ పార్టీకి ముందుగా కలిసి వచ్చే ప్రధానమైన అంశం కేవలం సానుభూతి. ఆ సానుభూతి ఎంత వరకు ఉపయోగపడుతుందన్నది ఇప్పటికిప్పుడు ఎవరూ చెప్పలేం. సానుభూతి రాజకీయాలు కూడా కొన్ని సార్లు పనిచేయవని గతంలో దుబ్బాక ఉప ఎన్నిక నిరూపించింది. ఎందుకంటే బిఆర్ఎస్ తిరుగులేని మెజార్టీతో గెలిచిన సమయంలో బిఆర్ఎస్ ఉప ఎన్నికలో సీటు కోల్పోతుందని ఎవరూ ఊహించలేదు. దుబ్బాక ఉప ఎన్నికలో బిఆర్ఎస్ సునాయాసంగా గెలుస్తుందని అంచనా వేసుకున్నారు. కాని ఓడిపోయారు. ఎందుకంటే సాదారణ మరణాలు పెద్దగా సానుభూతిని కల్పించలేవు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగి కంటోన్మెంటు ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచింది. అంటే సానుభూతి అన్ని సమయాల్లో ఉపయోగపడకపోవచ్చని రెండు ఉప ఎన్నికలు రుజువుచేశాయి. ఇప్పుడు కూడా అదే వర్కవుట్ అయితేమాత్రం బిఆర్ఎస్ సీటు కోల్పోవడం ఖాయం. అయితే ప్రభుత్వం మీద నిత్యం బిఆర్ఎస్ సాగిస్తున్న ప్రచారం జనం నిజమే అని నమ్మితే మాత్రం బిఆర్ఎస్ గెలుస్తుందేమో? కాని గతంలో మెజార్టీ రాకపోవచ్చు. అధికార కాంగ్రెస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డుతుంది. జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ గెలిస్తే ప్రజల్లో బిఆర్ఎస్‌కు ఆదరణ తగ్గలేదనేది రుజువౌతుంది. ఆదరణ చెక్కుచెదరలేదన్న నమ్మకం క్యాడర్‌లో కలుగుతుంది. ఇక ఏ ఎన్నికలైనా మళ్లీ గులాబీ తోటకే అన్న విశ్వాసం నాయకుల్లోనూ పెరుగుతుంది. అధికార కాంగ్రెస్ వైపు చూడాలనుకునే నాయకులు తమ నిర్ణయాలను వాయిదా వేసుకుంటారు. గోడ దూకాలనుకునేవారు తొందరపడందే మంచిదైందనుకుంటారు. ఒక వేళ పార్టీ మారిన వారు పునరాలోచనలో పడతారు. ఒక వేళ పార్లమెంటు ఎన్నికల ఫలితమే గులాబీకి దక్కితే మాత్రం బిఆర్ఎస్ రాజకీయ మనుగడ చాల కష్టమౌతుందని చెప్పడంలో సందేహంలేదు. అందుకే ఈ ఉప ఎన్నిక గెలవడం అనేది బిఆర్ఎస్‌కు జీవన్మరణ సమస్య అని చెప్పక తప్పదు. ఈ గెలుపు కూడా ఫోన్ ట్యాపింగ్, ఈ కార్‌రేస్, కాళేశ్వరం వంటి అనేక చిక్కుముడులకు సమాదానం దొరికనట్లైవుంది. బిఆర్ఎస్ ఓడితే ఇవన్నీ ప్రజల మనసుల్లో వున్నాయన్నది తేలిపోతుంది. ఒక వేళ బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వం మోపుతున్న ఆరోపణలు ఏవీ ప్రజలు నమ్మడం లేదన్నది తేలిపోతుంది. ఎందుకంటే ప్రజా స్వామ్యంలో ప్రజా భిప్రాయమే అంతిమం. అందువల్ల ఈ ఉప ఎన్నిక రావడం కూడా మూలుగుతున్న నక్క మీద తాటి పండు పడ్డట్టు బిఆర్ఎస్‌కు తీరని కష్టమే తెచ్చిపెట్టిందని చెప్పాలి. ఈ ఉప ఎన్నికలో గెలిస్తే తప్ప నిలబడలేని సమస్య. ఎలాగైనా గెలవాలన్న కసితో బిఆర్ఎస్ నాయకులు వున్నారా? లేదా? అన్నది కూడా తేలిపోతుంది. కేసిఆర్ మీద ప్రజల అభిప్రాయం బలంగానే వుందా? మారిందా? అన్నది కూడా తెలిసిపోతుంది. ఈ ఎన్నిక బిఆర్ఎస్ మనుగడకు గీటు రాయి అని చెప్పకతప్పదు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బిజేపికి కూడా ప్రతిష్టాత్మకమే. తెలంగాణలో ఇక మేమే ప్రత్యామ్నాయం అంటూ చెబుతున్నారు. బిఆర్ఎస్‌కు రెండు సార్లు అధికారమిచ్చారు. కాంగ్రెస్‌కు ఇచ్చారు. నాలుగోసారి ముచ్చట బిజేపికి అవకాశమివ్వండి అని వచ్చే ఎన్నికల్లో ప్రాదేయపడేందుకు వీలు కలుగుతుంది. ఈ ఉప ఎన్నికలో బిజేపి గెలిస్తే తెలంగాణలో బిజేపి బలం చాలా పెరిగినట్లే లెక్క. ఈ నియోజకవర్గం లో ముస్లింమైనార్టీల ఓట్ల ప్రభావం తీవ్రంగా వుంటుంది. లక్షా ఇరవై వేల వరకు ముస్లిం ఓట్లు వుంటాయని అంటున్నారు. ఇలాంటి నియోజకవర్గంలో బిజేపి గెలిస్తే మాత్రం ఇక వచ్చే కాలం బిజేపితే అవతుందని చెప్పడం కూడా సబబుగానే వుంటుంది. చూద్దాం...మూడు ముక్కలాటైనా, రెండు ముక్కలాలైనా గెలిచే ఒక్కరే..ఆ ఒక్కరే వచ్చే ఎన్నికలకు బాద్‌షా అవుతారు.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 04-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 84 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ఎన్. రామచంద్రరావు





- అన్ని గ్రూపులకు ఆమోదయోగ్య నాయకుడు
- ఆర్ఎస్ఎస్‌తో విడదీయరాని అనుబంధం
- తొలినాటినుంచి నిబద్ధ పార్టీ కార్యకర్త
- రాబోయే మూడేళ్లు రాజకీయంగా శాంతియుత కాలం
- ఎన్నికల ముందు మళ్లీ బండి సంజయ్‌కే ఛాన్స్?

## ఈటెల, అరవింద్‌ను పార్టీ అధినాయకత్వం పట్టించుకోలేదు

హైదరాబాద్,నేటిధాత్రి:
కొన్ని నెలలుగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై సస్పెన్స్ తొలగింది. మొదట్నుంచీ పార్టీలో నిబద్ధ కార్యకర్తగా పనిచేసిన ఎన్. రామచంద్రరావు నూతన పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యా రు. ఇప్పటివరకు కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీకి సారథ్యం వహిస్తున్నారు. బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష పదవినుంచి తప్పించిన తర్వాత 2023 జూలై నుంచి ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. కాగా ఎన్. రామచంద్రరావుకు మొదట్నుంచీ ఆర్.ఎస్.ఎస్.తో మంచి అనుబంధం వుంది. ఆయన సంఘ్ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. ఈనేపథ్యంలో ఆయనకు రాష్ట్ర ఆర్.ఎస్.ఎస్. నుంచి సంపూర్ణ మద్దతు లభించడం కూడా ఒక కారణం. రాబోయే మూడేళ్ల కాలం ఆయన పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతారు. తర్వాత వచ్చే ఎన్నికల ముందు బండిసంజయ్‌కి పార్టీ పగ్గాలను తిరిగి అప్పగించే అవకాశాలున్నాయి. బండిసంజయ్‌ను పార్టీ అధ్యక్ష పదవినుంచి తప్పించినప్పటికీ, కేంద్ర నాయకత్వం, ఆయన మాటకు అత్యంత విలువనిస్తుంది. బీజేపీని నాటి అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయమన్న స్థాయికి తీసుకెళ్లిన ఆయన సేవలను పార్టీ అధిష్టానం ఇప్పటికీ గుర్తిస్తోంది.

గతనెల 29వ తేదీన హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో, కేంద్ర నాయకత్వం రామచంద్రరావును నామినేషన్ దాఖలు చేయాలని కోరడం విశేషం. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి విషయంలో కేంద్ర నాయకత్వం ఒక స్పష్టమైన వైఖరి తో వున్నదని దీంతో స్పష్టమైంది. అయితే మల్కాజ్‌గిరి ఎం.పి. ఈటెల రాజేందర్, నిజామాబాద్ ఎం.పి. అరవింద్‌కుమార్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, మహబూబ్‌నగర్ ఎం.పి. డి.కె. అరుణ కూడా ఈ పదవికి పోటీదార్లుగా వున్నారు. అయితే రాజాసింగ్ ఒక వీడియోను విడుదల చేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల అభిప్రాయానికి అనుగుణంగానే రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరగాలని కోరారు. కానీ అధిష్టాం దీన్ని పట్టించుకోలేదు. కేంద్ర ఎంఎస్ఎంఈ సహాయ మంత్రి శోభ కరందలజే కేంద్ర ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కాగా రామచంద్రరావు ఒక్కరే నామినేషన్ ఫైల్ చేసిన నేపథ్యంలో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది.

తెలంగాణ ఆర్.ఎస్.ఎస్. విభాగం, రాష్ట్ర బీజేపీలోని ఒక వర్గం రామచంద్రరావు పేరును సిఫారసు చేయడం ఈ ఎన్నికకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఆర్ఎస్ఎస్‌తో ఆయనకున్న విడదీయరాని అనుబంధం, ఎబీవీపీలో రాజకీయ పాఠాలు నేర్చుకోవడం, మొదట్నుంచీ బీజేపీకి విధేయంగా వుండటం, పార్టీలోని అన్ని వర్గాలకు ఆమోదయోగ్య నాయకుడు కావడం ఆయనకు కలిసొచ్చిన అంశాలు. పార్టీ మిగిలిన వారిని పరిశీలించినప్పటికీ, ఒక్కక్కరికీ ఒక్కో రకమైన ప్రతి కూలత వుండటాన్ని కూడా పార్టీ నాయకత్వం గుర్తించింది. వీరిలో ఎవరికి అవకాశమిచ్చినా ఇతర వర్గాలనుంచి అసమ్మతి చెలరేగే ప్రమాదమున్న సంగతిని అర్థం చేసుకునే చివరకు రామచం ద్రరావువైపు మొగ్గు చూపింది. ఉదాహరణకు ఈటెల రాజేందర్‌ను, ఇటు బండిసంజయ్ వర్గం, కిషన్ రెడ్డి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తాయి. ఇక బండిసంజయ్ అభ్యర్థిత్వాన్ని ఈటెల, కిషన్‌రెడ్డి అడ్డుకుంటారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ కుమార్‌ను పార్టీ పరిగణలోకి తీసుకోలేదు. అమిత్ షాతో అత్యంత సాన్నిహిత్యం వున్న నేపథ్యంలో బండి సంజయ్ మాటకు విలువ ఎక్కువ. ఆయన రామచంద్రరావుకు మద్దతు ప్రకటించినట్టు తెలుస్తోంది. అరవింద్ కుమార్‌కు కూడా రా మచంద్రరావు అభ్యర్థిత్వంపై ఎటువంటి వ్యతిరేకత లేదు. ఇక ఈటెల రాజేందర్ విషయానికి వస్తే ఇప్పటికీ ఆయనకు బీఆర్ఎస్ నాయకులతో సాన్నిహిత్యం వుంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జస్టిస్ ఘోష్ కమిషన్ ఆయన్ను కూడా ప్రశ్నించడం మరో కారణం. ఆయనకు ఎన్ని అవ కాశాలిచ్చినా బీఆర్ఎస్ పట్ల సానుభూతి వున్న నేతగానే పేరుపడ్డారు. కె.సి.ఆర్. ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. తర్వాత కె.సి.ఆర్.తో వచ్చిన విభేదాల కారణంగా పార్టీనుంచి బయటకు వచ్చారు. అదీకాకుండా తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి నిజామాబాద్ వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అవినీతి పార్టీ అని, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అంగీకరించేవారు చేతులెత్తమని కోరగా, పాల్గన్నవారిలో చాలామంది చేతులెత్తారు. కానీ ఈటెల రాజేందర్ మిన్నకుండిపోయారు. దీన్ని అధినాయకత్వం గుర్తింలేదనుకుంటే పొరపాటే. పార్టీ నాయకత్వం వివిధ నేతల వ్యవహారశైలిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటుంది. ఈ అంశం కూడా రాష్ట్ర నాయకులు అమిత్ షా చెవిన వేయకుండా వుండరు. ఇవన్నీ ఈటెల రాజేందర్ ఎ న్నికకు ప్రతికూలంగా మారాయి.

ఇక ఎన్. రామచంద్రరావు (66) ప్రస్తుతం అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. 2015 నుంచి 2021 వరకు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి ఎం.ఎల్.సి.గా తెలంగాణ శాసనమండలిలో కొనసాగారు. అంతేకాదు రాష్ట్రంలో బీజేపీ మెంబర్‌షిప్ డ్రైవ్‌కు ఆయన ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. 1985లో రామచంద్రరావు అడ్వకేట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. 2014లో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. రామచంద్రరావు తండ్రి ప్రొఫెసర్ ఎన్‌వీఆర్ఎల్ఎన్ రావు, ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ డీన్‌గా పనిచేశారు. రామచంద్రరావు కుమార్తె అముక్త నారపరాజు ఆస్ట్రేలియాలో ఐ.టి. రంగంలో పనిచేస్తున్నారు. ఆయన కుమారుడు అవినాష్ నారపరాజు తెలంగాణ హైకోర్టులో లాయర్‌గా ప్రాక్టీసు చేస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో పికెట్ కేంద్రీయ విద్యాయంలో చదువుతున్న కాలంలో రామచంద్రరావు రాజకీయాల్లోకి ప్రవేశించారు. రైల్వే డిగ్రీ కళాశాలలో చదువుతున్న కాలం లో ఆయన ఏబీవీపీ రాష్ట్ర యూనియన్‌కు మూడేళ్ల పాటు అధ్యక్షుడిగా వరుసగా ఎన్నికయ్యారు. ఉస్మానియా లా కాలేజీ యూనియన్‌కు ఎబివిపి తరపున అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తాను చదువుకుంటున్న కాలంలో 14సార్లు జైలుకెళ్లారు. 1982లో ఆర్ట్స్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీనుంచి మాస్టర్స్ డిగ్రీని సంపాదించారు. 1985లో బ్యాచులర్ ఆఫ్ లా డిగ్రీని ఇదే యూనివర్సిటీనుంచి పొందారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, తనపట్ల అచంచల వి శ్వాసం వ్యక్తం చేసిన తె లంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తిదాయక రాష్ట్ర ప్రజలకు సేవచేసే గురుతర బాధ్యతను అప్పగించిన నరేంద్ర మోదీ, అమిత్ షా, జె.పి. నడ్డాలకు కృతజ్ఞత లు తెలిపారు. ఇదే సమయంలో తనకు రాష్ట్ర పార్టీ నాయకులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

రామచంద్రరావు ఎన్నికపై పార్టీలో మిశ్రమ స్పందన వ్యక్తం కావడం మామూలే. మరెవరు ఎన్ని కైనా ప్రతికూల గ్రూపుల నాయకులు తమ అసంతృప్తిని వ్యక్తం చేయడం సహజమే. అయితే ఏ గ్రూపునకు చెందనివాడు కావడంతో అందరి ఆమోదాన్ని రామచంద్రరావు పొందగలిగారు. పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత రామచంద్రరావుకు జూబిలీ హిల్స్ ఉప ఎన్నిక రూపంలో సవా లు ఎదురుకానుంది. అంతేకాదు పార్టీలోని వివిధ గ్రూపుల మధ్య కూడా సమన్వయం సాధించడం ఆయన ముందున్న మరో సవాలు. కాకపోతు మృదుస్వభావి, అందరినీ కలుపుకుపోయే స్వభావం వున్న నాయకుడిగా రామచంద్రరావుకు ఇది పెద్ద సమస్య కాకపోవచ్చు. అంతేకాదు అందరినీ పార్టీ ఉమ్మడి లక్ష్యాలవైపు నడిచేలా చేయడానికి కూడా ఆయన పెద్దగా కష్టపడాల్సిన అవసరం రాకపోవచ్చు. పార్టీ కేంద్ర మరియు రాష్ట్ర నాయకత్వాలతో సన్నిహిత సంబంధాలు, మొద ట్నుంచీ పార్టీకి విశ్వసనీయ కార్యకర్తగా పనిచేసిన అనుభవం ఆయనకు సానుకూలంగా మారనున్నది. అయితే రామచంద్రరావు ఎన్నికకు ముందే పార్టీ 'ఎం–3' ఫార్ములాను ముందుకు తెచ్చింది. 'ముదిరాజ్, మున్నూరు కాపు, మాదిగ' వర్గాలను ఆకర్షించేందుకు పార్టీ రూపొందించిన ఫార్ములా ఇది. దీన్ని రామచంద్రరావు గట్టిగా అమలు చేసి ఆయా వర్గాలు పార్టీవైపు మళ్లేలా చేయాల్సి వుంటుంది. ఇప్పటికే ప్రధాని నరేంద్రమోదీ, మాదిగ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగను తన పక్కనే కూర్చోబెట్టుకోవడమే కాదు, ఎస్సీ ఉపకుల వర్గీకరణకు కూడా సానుకూలంగా స్పందించారు. సుప్రీంకోర్టు కూడా అనుకూల తీర్పునిచ్చిన నేపథ్యంలో తెలంగాణలో దీన్ని అమలు చే శారు. ఇదే మాదిరి మిగిలిన రెండువర్గాలను పార్టీకి అనుకూలంగా మారేలా రామచంద్రరావు కృషి చేయాల్సి వుంటుంది.




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025
వసంతాల అక్షరోద్యమం

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలంగాణ గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




నిష్పక్షపాత వార్తల నిజ ప్రతిబింబం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

Scan QR to hear and read this news in our Netidhatri

Friday 4-7-2025 Pages :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 21 Issue: 84 Rs 6.00




# N . Ramachandra Rao
# Elected New President Of BJP
## Acceptable Leader For all Groups




- Long association with RSS
- Dedicated worker since the beginning
- Coming three years considered as peaceful one
- Before elections Bandi Sanjay may pick up as President
- Etela, Aravind were not considered


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136 , 9908658888


Hyderabad , NETIDHATHRI

After several months of hiatus, the BJP has finally picked a new face to lead the party in Telangana. Old timer and loyalist N Ramachandra Rao has been named as the new BJP state president. Rao repalced Union Coal and Mines Minister G. Kishan Reddy who was elected as the BJP's state unit president in July 2023 replacing Bandi Sanjay Kumar. Pertinently, Union Minister of State and former BJP state president Bandi Sanjay pitched for Rao's candidature. And Rao has the backing of Rashtriya Swayamsevak Sangh (RSS). It is said that for the next 3 years, Rao will lead the party in the state, and then Bandi Sanjay might take over before General elections. Though Sanjay was removed from the president's post in the last elections, the BJP top brass still looks at him as someone who can take on the Opposition in Telangana.

In an interesting development, former MLC N Ramachandra Rao has reportedly been directed to file nomination for the State BJP president post, even as the nomination filing process was underway at the BJP office here on Sunday. The move clearly indicates the national leadership's preference in selecting the new State president. Interestingly, Malkajgiri MP Etala Rajender, Union Minister of State for Home Bandi Sanjay, former MP DK Aruna and Goshamahal MLA T Raja Singh were among the key contenders for the post. In a video message, Raja Singh appealed to the party to consult both grassroots workers and senior leaders before finalising the new State president. However, the party's directive to Ramachandra Rao appeared to go against this appeal. As there were no other nominations filed, N. Ramachandra Rao get elected in unanimous. Union Minister of State MSME Shobha Karandleage acted as Central Returning officer. Elections were held at BJP state head quarters in Hyderabad.

In Telangana, the party is understood to have decided in favour of Ramachander Rao after a section of Telangana RSS leaders and one faction in the party had recommended his name to the leadership. He has strong roots in the RSS and was tempered in the school of ABVP. He has also remained loyal to the saffron party since the time he joined. In fact, he is a dyed-in-the-wool BJP leader. The party veered to the conclusion that Ramachander Rao fits the bill since he is acceptable to all sections in the party. Though he belongs to the Brahmin community he has been chosen to keep the party afloat till the elections arrive three and a half years from now. The party is understood to have decided on the pros and cons of other leaders, but each one has his own disadvantage of opposition from one or the other groups in the party.

For instance, if Eatala is taken as president, there might be objection to him from Bandi Sanjay Kumar's group, and if the latter is asked to helm the party, there might be opposition from Eatala and even Union Minister Kishan Reddy. Nizamabad MP Aravind Dharmapuri, who was also in the race for the president's post, seemingly was not considered. The camaraderie between Union Home Minister Amit Shah and Bandi Sanjay indicated that the top brass takes his words seriously. And therefore they agreed on Rao. Even Arvind has opposition in the party, but when it comes to Ramachandra Rao, he is an acceptable leader. The party seemed to have decided against Eatala Rajender because of his long association with the BRS and also is under a cloud now in the wake of his role in the construction of Kaleshwaram project by Justice PC Ghose Commission of Inquiry. Being given many opportunities within the BJP, is still seen as someone who supports the BRS in the state. It may be recalled that Eatala Rajendra was once a minister in the BRS Chief K Chandrashekar Rao's government. He left the party after fallout with KCR. During the inauguration of the Turmeric board in Nizamabad, when Amit Shah asked the audience to raise their hands if they think BRS is corrupt and the large-scale corruption was done in the Kaleshwaram Project, Eatala did not lift his hand. This did not go unnoticed. Party members have time and again informed the national leadership of Eatala's closeness to a few BRS leaders. The party did not appear to be in the mood to take any chances. Ever since Bandi Sanjay was eased out as the party's Telangana president ahead of the 2023 Assembly elections, Union Minister G Kishan Reddy has been handling both responsibilities.

Rao, 66, is an advocate from Telangana. From 2015 to 2021, he was a Member of the Telangana Legislative Council (MLC) for Hyderabad, Ranga Reddy, and Mahabubnagar Graduates' Constituency. He has also been in charge of the Bharatiya Janata Party's membership drive in Telangana. Rao started his legal practice in Hyderabad in 1985. In 2014, he was elected as a member of the Bar Council of India. He has also been BJP's Chief Spokesperson and the General Secretary of undivided Andhra Pradesh. Rao's father, Professor NVRLN Rao, was Dean of the Faculty of Engineering for Osmania University. His daughter, Amuktha Naraparaju, is based in Australia and works in the IT sector. His son, Avaneesh Naraparaju, is a practising lawyer at the Telangana High Court. Rao took to politics while at Picket Kendriya Vidyalaya school during the Emergency. He was elected President of the Students' Union (affiliated to Akhil Bharatiya Vidyarthi Parishad, (ABVP) for three straight years while studying Bachelor of Arts at Railway Degree College. He has also been secretary (ABVP) of Osmania Law College Student Union. Rao was jailed 14 times during his student years. Rao attended high school in 1977 at Kendriya Vidyalaya in Picket Secunderabad. He did a BA from Railway Degree College, Secunderabad in 1980 and got a Master of Arts (Political Science) from Osmania University in 1982. Rao did a Bachelor's in Law from Osmania University in 1985.

After election N. Ramachandra Rao expressed his deepest gratitude to the people of Telangana for their unwavering faith in our shared vision for the state. He also thanked the Almighty for bestowing upon me this immense responsibility to serve our great land and its spirited citizens. This opportunity is a solemn mandate to work relentlessly for the aspirations of every heart of the people of Telangana. He conveyed his heartfelt thanks to Hon'ble Prime Minister Shri NarendramodiJi, Union Home Minister Shri AmitShah Ji, & BJP National President Shri @JPNaddaJi for reposing their trust in me. He also expressed his gratitude to all other senior leaders at Central and state level for extending their support to him to become the president of BJP State unit.

It is very common that after election of any leader there appears some discontent among the party leaders who contended for the post. Likewise after election of Ramachandra Rao also some mixed response appeared among the party leaders of various levels. After becoming the new president of BJP, there will be great challenge for Ramachadra Rao in the form of Jubilee Hills by election. At the same time huge task before new president is to bring leaders belong to various sections under one umbrella. It is believed that being dedicated leader and with smooth behaviour Ramachandra Rao will become successful in bringing all such leaders and make them to move towards the party goals. When compare to other leaders who contended for this post, he has no groups will become an advantage for him to consolidate his position. At the same time his prolonged career in RSS and good relations in party higher level as well as his long time association with the state level leaders who worked for the party since the beginning will give edge for him. Before election of Ramachadra Rao party brought 'M-3' formulae forefront in order to pacify 'Munnuru Kapu, Mudiraj and Madiga' sections. As part of this Madakrishna Madiga received with good preference by awarding him with 'Padmasri'. SC sub cast classification also brought to implementation. Now new state president Ramachandra Rao has Hercules task to coordinate all these three sections as per the wish of the party.



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం




శుక్రవారం 04-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 84 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888

# మిల్లర్ "జగన్"కు అధికారులు నోటీసులిచ్చారు... చేతులు దులుపుకున్నారు?

జగన్ చేసిన మోసం అధికారుల మెడకు చుట్టుకోదా?



## త్వరలోనే చర్యలు తీసుకుంటాం అని "నేటిధాత్రి" ఎడిటర్ "కట్ట రాఘవేందర్ రావు" తో చెప్పిన సివిల్ సప్లై "కమీషనర్ చౌహాన్."

- జగన్ నుంచి సమాధానం రాకపోతే అధికారులు ఏం చేస్తున్నారు?
- మాయమైన వడ్లను జగన్ అప్పగిస్తానంటున్నాడని సమాచారం?
- వడ్లు తిరిగి ఖమ్మం సివిల్ సప్లయ్‌కి అప్పగిస్తే తప్పు ఒప్పవుతుందా?
- మోసం చేసిన మిల్లర్‌కు శిక్ష తప్పుతుందా?
- ఖమ్మం జేసినే తప్పుపడుతూ వున్న జగన్‌ను హన్మకొండ అధికారులు వదిలేస్తారా?
- రైతులను మోసం చేసిన జగనే "నేటిధాత్రి" మీద కేసులు నమోదు చేస్తుంటే చూస్తూ ఊరుకుంటారా?

## రేపటి రోజు హన్మకొండ అధికారులు "కోర్టు"కు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- మోసం చేసిన జగన్‌పై చర్యలేవీ అని ప్రశ్నిస్తే ఏం సమాధానం చెబుతారు?
- "నేటిధాత్రి" వల్లనే జగన్ మోసం వెలుగులోకి వచ్చింది.
- జగన్ ప్రభుత్వాన్ని మోసం చేశాడని తెలిసింది.
- మోసం చేసిన జగనే "నేటిధాత్రి" మీద కేసు నమోదు చేయడం బరితెగింపు కాదా?
- రైతులను మోసం చేయాలనుకునే మిల్లర్లు పెరిగిపోరా?
- అది ప్రభుత్వ చేతగాని తనం అనిపించుకోదా!
- దొంగే దొంగ అని అరిచి ఇంకా ఎవరి కళ్లుగప్పాలనుకుంటున్నాడు?

**హైదరాబాద్,నేటిధాత్రి:** హన్మకొండ సివిల్ సప్లై శాఖ ఏం చేసింది? ఏం చేస్తోంది? అనేది ఇప్పుడు రాష్ట్ర వ్యాప్త చర్చగా మారింది. హన్మకొండకు చెందిన మిల్లర్ జగన్ చేసిన నిర్వాకం అందరికీ తెలుసు. ఖమ్మం జిల్లా నుంచి వడ్లు వచ్చాయన్నది నిజం. హన్మకొండ జిల్లాకు చెందిన కొంత మంది మిల్లర్ల పేరు మీద ఆర్వోలు జారీ అయ్యాయని తెలుసు. ఆ మిల్లులకే తొలత వడ్లు చేరాయన్నది నిజం. చేరిన వడ్లు ఆ మిల్లర్లు తీసుకోవడం లేదని హన్మకొండ సివిల్ సప్లై అధికారులు లేనిపోనివి సృష్టించారన్నది తెలుసు. ఖమ్మం నుంచి వచ్చిన వడ్లు ఆ మిల్లలకు కాకుండా, మరుసటి రోజులు అర్ధాంతరంగా మిలర్ల జగన్ మిల్లులకు తరలిపోయాయన్నది నిజం. ఆ మిల్లర్ అధికారుల ఆశీస్సులతో ఆ వడ్లు తన మిల్లలకు చేరవేసుకున్నారన్నది నిజం. ఈ విషయంలో తొలత ఖమ్మం జేసికి సమాచారం ఇవ్వలేదన్నది నిజం. తర్వాత వడ్ల లెక్కల్లో తేడాలొచ్చాయన్నది నిజం. ఆ విషయం ఖమ్మం జిల్లా జేసి గుర్తించారన్నది నిజం. వెంటనే జగన్‌కు ఖమ్మం జేసి తాఖీదులు పంపిచారన్నది నిజం. ఈ విషయాలన్నీ నేటిధాత్రి అక్షరం పొల్లు పోకుండా నిజాలు రాసిందన్నది కూడా వాస్తవం. ఇక్కడ వడ్లు చెందాల్సిన మిల్లులకు చెరలేదు. చెందలేదు. కాని ముందు లిస్టులో లేని జగన్ మిల్లులు వడ్లు తరలించిన అధకారులు బాగానేవున్నారు. వచ్చిన వడ్లు తమ మిల్లులకు చేరకపోయినా మిల్లర్లు సైలెంట్‌గానే వున్నారు. ఆ మిల్లులకు న్యాయం జరగాలన్న నేటిదాత్రికి మిల్లర్ జగన్ నోటీసులు పంపడం జరిగింది. అంటే అక్రమంగా వడ్లను మిల్లులకు తరలించిన వ్యక్తే, తనకు అన్యాయం జరిగిందని గగ్గోలు పెట్టడం అంటే దొంగే దొంగ అని అరిచినట్లే వుంది. అసలు హన్మకొండ అధికారులు ఎవరి మేలు కోసం పనిచేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలు చెల్లించిన జీతాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వానికి, రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. పైగా మిల్లర్ జగన్‌కు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. మిల్లర్ జగన్ ఆగడాలకు వంత పాడుతున్నారు. ఖమ్మం జిల్లా జేసి పంపిన వడ్ల లెక్కలు చూసుకునే తీరిక హన్మకొండ అధికారులకు లేదు. మరి అధికారులు ఏం చేస్తున్నట్లు? రైతులకు, ప్రభుత్వానికి కుచ్చుటోపీ పెట్టే వారిపై వార్తలు రాసినందుకు నేటిధాత్రికి నోటీసులు పంపడాన్ని అధికారులు ఎలా సమర్ధించుకుంటారో కోర్టులో తేలుతుంది. రైతులను మోసం చేసి తిరిగి న్యాయస్థానాలను కూడా తప్పుతోవ పట్టించాలని చూస్తున్న జగన్ సంగతి తేలుతుంది. రైతులను మోసం చేసి, ప్రభుత్వం కళ్లుగప్పి నేరం చేసిన అక్రమార్కులకు కూడా పరువు అనేది ఒకటి వుంటుందా? అది పరువుకు భంగం కలుగుతుందా? తప్పు చేసినప్పుడు పరువు గుర్తుకు రాలేదా? మోసం చేసినప్పుడు పరువు పోతుందన్న ఆలోచన రాలేదా? నేటిధాత్రి నిజాలు వెలుగులోకి తేవడం వల్ల పరువు పోయిందా? పరువుగా బతకాలనుకున్నప్పుడు తప్పు చేయడమే విడ్డూరం. తప్పు చేసిన తన పరువును వెతుక్కోవాలనుకోవడం నిజంగానే విచిత్రం. అందుకే జగన్ వ్యవహారం చూసేందుకు ఏకంగా సివిల్ సప్లైశాఖ కమీషనర్ చౌహాన్ రంగంలోకి దిగుతున్నట్లు నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావుతో చెప్పారు. ఇంతటి దుర్మార్గం ఎందుకు జరుగుతోంది? అధికారులు ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారు? అందరి లెక్కలు తేల్చుతా? అని చెప్పారు. ఎందుకంటే హన్మకొండ జాయింట్ కలెక్టర్ మిల్లర్ జగన్‌కు నోటీసులు పంపించానంటున్నారు. తాను చేసింది పొరపాటు అని ఒప్పుకోని జగన్, మాయమైన వడ్లను తిరిగి ఇచ్చేస్తానని చెబుతున్నట్లు సమాచారం అందుతోంది. అంటే మాయం చేసిన వడ్లను తిరిగి సివిల్ సప్లై శాఖకు అప్పగిస్తే చేసిన నేరం మాసిపోతుందా? తప్పు ఒప్పవుతుందా? అందుకు ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం వుంది. అందుకే నేరుగా కమీషనర్ చౌహాన్ రంగంలోకి త్వరలో దిగుతున్నట్లు చెబుతున్నారు. అక్రమ మిల్లర్ జగన్, వార్తలు రాసిన నేటిధాత్రిపై కేసులు నమోదు చేస్తే అధికారులు కూడా కోర్టుకు హాజరుకాకతప్పుతుందా? మిల్లర్ జగన్‌ను అధికారులు ప్రోత్సహించినట్లు స్పష్టమైన ఆదారులున్నాయి. ఖమ్మం నుంచి వచ్చిన వడ్లు మిల్లర్ జగన్‌కు పంపలేదు. కాని ఆ వడ్లు హన్మకొండకు వచ్చి, ఆర్వోలున్న మిల్లుల వద్దకు లారీలు చేరుకున్న తర్వాత దారి మళ్లింపబడ్డాయి. అధికారుల పర్యవేక్షణలోనే అవి జగన్ మిల్లులకు చేరాయి. అందుకు కారణాలు అధికారులు ఎన్ని చెప్పినా సమర్ధనీయం కాదు. అంతే కాకుండా ఈ విషయాలన్నీ నేటిదాత్రి రాయడం వల్లనే వెలుగులోకి వచ్చాయి. ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందించాల్సి వచ్చింది. మిల్లర్ జగన్‌కు నోటీసులు పంపడం జరిగింది. అసలు వడ్లు తన మిల్లులకు మళ్లించుకుపోవడమే జగన్ చేసిన తొలి నేరం. తర్వాత ఆ వడ్ల లెక్కలను తారు మారు చేసి వాటిని మాయం చేయడం అతి పెద్ద నేరం. ఇన్ని నేరాలు చేసిన వ్యక్తి నేటిధాత్రికి నోటీసులు పంపించడం అంటేనే ఆయన వెనుక అధికారులు సపోర్టు ఎంత వుందనేది తెలిసిపోతోంది. ఇలా నేరం చేసిన వారే న్యాయస్ధానాలను ఆశ్రయిస్తున్నానని ఎవరిని బెదిరిస్తారు? న్యాయాన్ని ఎవరూ బెదించలేరు. అన్యాయం ఎప్పటికీ గెలవలేదు. కమీషనర్ చౌహాన్ రంగంలోకి దిగిన తర్వాత అంతా తేలుతుంది. జగన్ వ్యహారం బండారం అంతా బైటపడుతుంది. అదికారులు తీరు అంతా వెలుగులోకి వస్తుంది.



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలంగాణ గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘువేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025





శుక్రవారం 04-07-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 84 రూ॥ 6.00


# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం




- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు... పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
భారత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు



ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు



వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం

12లో



- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్

# పెట్టుబడుల ఆకర్శణలో ముందున్న తెలంగాణ


**రంగారెడ్డి,నేటిధాత్రి:**
హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు.



పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు

12లో

# వృథా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం



- తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు
- దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా
- 200 టిఎంసిల వృధా జలాలో బనకచర్లకు ప్లాన్
- వృధా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు
- జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు
- సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత
- మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం
- కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు

**కుప్పం, నేటిధాత్రి:**
తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృధ్ధాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యట నలో ఉన్న బాబు గురువారం మీడి యాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగువ డతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకిం చలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే

12లో

# నేను ప్రజల మనిషినే

## సమస్యల పరిష్కారం కోసం నాదగ్గరకు వస్తారు



- నాబిడ్డ రాజకీయం గురించి ఆమె అభీష్టానికే వదిలేశాం
- పేదలు, బీసీల పక్షాన నిలబడి కొట్లాడుతున్నా
- కాంగ్రెస్ పదికాలాలపాటు నిలబడాలన్నదే కోరిక
- మీనాక్షి ముందుకు కొండా దంపతులు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు. నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కాంగరెస్ ఇన్‌ఛార్జ్‌ను కోరా. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్ రెడ్డిని ఇంకో పదేళ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరగబోయే ఖర్గే సభపై చర్చించాం. వరంగల్ నుంచి ఎంత మంది వస్తారనే అంశంపై మాట్లాడాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తా. ఎమ్మెల్యేలను మళ్లీ వరంగల్‌లో గెలిపించడమే నా బాధ్యత. నేను ఎవరికీ భయపడేది లేదు. ఎలాంటి గ్రూపు రాజకీయాలతో నాకు సంబంధం లేదని కొండా మురళి తెలిపారు.తన కూతరు రాజకీయం గురించి తనకు తెలియదని, ఆమెకు సొంతంగా ఆలోచనలు ఉంటాయని, ఆమె ఆలోచనలను అడ్డుకునే హక్కు తనకు లేదన్నా రు. ఇకపోతే తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాను. నా శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకోవచ్చు. మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం. ఆమెకు మా ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదు. సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం. భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉంది. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుం టుందో చూస్తామని కొండా సురేఖ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేత లను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పద మయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను ఇటీవల పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. కొండా మురళి.. సొంత పార్టీ నేతలని టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా విమర్శించారు. దీంతో ఆయా నేతలు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ వివాదాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ, మురళీ కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ తో భేటి అయ్యారు. తన వ్యాఖ్యలపై ఇంచార్జీ కి వివరణ ఇచ్చారు. ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కి 16 పేజీల లేఖ సమర్పించారు.



# అనారోగ్యంతో కేసీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఆయన సీజనల్ జ్వరంతో బాధపడుతున్నారు. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది.



# బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బీజేపీ రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బీసీ నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్

12లో

# హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

## ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం



ఖర్గేతో భేటీ కానున్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు : కేటీఆర్



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. 2014 విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని ఏ రోజు మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ నిలదీయలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎంత పెరిగినా గొర్రెకు బెత్తడే తోక అన్నట్టు ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ సాధించింది ఏం లేదన్నారు కేటీఆర్. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న రాహుల్.. తెలంగాణ సమస్యలు, ఈ ప్రాంతానికి హక్కుగా రావాల్సిన అంశాల మీద ఏ రోజు కూడా మాట్లాడలేదన్నారు. తెలంగాణకు ద్రోహం చేయడంలో బీజేపీతో రాహుల్ గాంధీ కలిసి పనిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రైతుల నోట్లో మట్టి కొట్టే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాహుల్ మౌనంగా ఉండడం ముమ్మాటికి కుట్రే అన్నారు కేటీఆర్. గోదావరిలో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటాను తన గురువు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి ధారాదత్తం చేస్తుంటే ఆపకుండా రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 2014 పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుపై నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఇప్పటి వరకు రాహుల్ గాంధీ ప్రశ్నించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కాళేశ్వరం లేదా పాలుమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి కేంద్రాన్ని రాహుల్ ఎందుకు నిలదీయడం లేదో చెప్పాలన్నారు. విభజన చట్టంలో ఉన్న ఐటి ఇన్వెస్టిమెంట్ రీజియన్ ను 2015లోనే మోడీ ప్రభుత్వం రద్దు చేస్తే రాహుల్ గాంధీ మాట మాట్లాడకుండా కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికారన్నారు. వరంగల్ ప్రజల చిరకాల కోరిక అయిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో కూడా రాహుల్ వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఇక బొగ్గు బ్లాక్‌లను కేటాయించకుండా తెలంగాణ కొంగు బంగారం సింగరేణి అస్థిత్వాన్నే మాయం చేయాలనుకున్న మోడీ ప్రభుత్వ కుట్రలపై రాహుల్ గాంధీ ఏ రోజు కూడా లోక్‌సభలో మాట్లాడలేదన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అమలుచేయలేక రేవంత్ రెడ్డి చతికిలపడితే రాహుల్ తప్పించుకు తిరుగుతున్నారని కేటీఆర్ విమర్శించారు. హామీల అమలుకు తనదే గ్యారంటీ అని గప్పాలు కొట్టిన రాహుల్, ఇప్పుడు తెలంగాణకు రాకుండా ముఖం చాటేశారన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ను గెలిపించిన తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన శాపం రేవంత్ సర్కార్ అని కేటీఆర్ మండిపడ్డారు.

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

# విద్యుత్ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

- ప్రమాదమా..? వివాదమా..?
- విచారణ చేపట్టిన విద్యుత్ అధికారులు.
- వరంగల్ హాస్పటల్లో చికిత్స పొందు తున్న బాధితుడు,

**నేటిధాత్రి, మొగుళ్ళపల్లి:** మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో గురువారం విద్యుత్తు స్తంభం పై నుండి కాంట్రాక్టు లేబర్గా పనిచేస్తున్న జనే అనిల్ అలియాస్ అంజి (35) 33 లెవెన్ కె.వి వైర్లు తగిలి పై నుండి కింద పడి తీవ్ర గాయాల పాలు అయ్యాడు స్థానికులు అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యం కోసం వరంగల్ ప్రైవేటు దావఖానా కు తరలించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మొట్లపల్లి గ్రామానికి చెందిన జన్నే అనిల్ అలియాస్ అంజి గత కొన్ని సంవత్సరాలుగా మొట్లపల్లి సబ్ స్టేషన్లో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నాడు ఈ క్రమంలో గ్రామంలోని లెవెన్ కె.వి విద్యుత్తు వైర్లు మరమ్మత్తులు చేస్తుండగా పైన ఉన్న 33 కెవి వైర్లు తగిలి తగలడంతో విద్యుత్ ప్రమాదానికి గురై పైనుండి కింద పడ్డాడు. అయితే 11 కెవికి ఎల్సి తీసుకొని మరమ్మతులు చేస్తున్న అనిల్ ను ప్రమాదానికి కావాలనే గురిచేయాలని కొంతమంది 33 కెవి లైన్ 11 కేవీ లైన్ పైన పచ్చికొమ్మలను వేసి ప్రమాదానికి గురి చేశారని గ్రామంలో ప్రచారం జరుగుతోంది ఇట్టి విషయంపై విద్యుత్తు ఉన్నతాధికారులు గ్రామంలో ఆరా తీస్తున్నట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,



# సీతక్క కనుసైగల్లో అనుచరుల ములుగు ప్రజలపై ఆగని మరణకాండ

- కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తూ తప్పుడు కేసులు పెడుతున్నారని భయంతో యువకుడు ఆత్మహత్య
- ఇందిరమ్మ ఇండ్లపై అవకతవకలు జరుగుతున్నాయని ప్రశ్నించిన యువకుడిపై కాంగ్రెస్ నాయకులు ఆత్మహత్య దాడి..



**ములుగు టౌన్ నేటి ధాత్రి** ములుగు జిల్లాలో ఈరోజు భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి ఆద్వర్యం లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారు మాట్లాడుతూ ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ వయసు (23)అనే వ్యక్తి వాట్సప్ గ్రూపులలో ఇందిరమ్మ ఇండ్లలో జరుగుతున్న అవకతవకలపై రెండు నెలలుగా రమేష్ ప్రశ్నిస్తుండడంతో కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతూ తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందికి గురి చేస్తున్నారని మనస్థాపంతో తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ నాయకుల వల్ల ఈరోజు ఒక యువకుని ప్రాణం పోయిందని అన్నారు ఇందిరమ్మ ఇల్లు కట్టమంటే తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో ఇండ్లను పేద ప్రజలకు కట్టిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నిజమైన లబ్దిదారులను గుర్తించక,తమ అనుచర వర్గాల కు ఇల్లును మంజూరి చేస్తూ నిజమైన లబ్దిదారులు మేము అర్హులు కాదా అని ప్రశ్నిస్తే,సీతక్క అండదండలతో కాంగ్రెస్ నాయకులు,పోలీసులతో అధికార దుర్వినియోగం చేస్తూ భయ భ్రాంతులకు గురిచేస్తూ మనస్థాపానికి గురిచేస్తూ తనంతట తానే ఆత్మహత్య చేసుకునే విధంగా కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారు గత రెండు రోజుల క్రితం ఒక జర్నలిస్టును దాడి చేసిన ఘనత కాంగ్రెస్ నాయకులదే అని అన్నారు కాంగ్రెస్ పథకాలు కాంగ్రెస్ నాయకులకేనా అని ప్రశ్నించారు సామాన్య ప్రజల కోసం మంత్రివర్యులు ఉన్నారా లేక కాంగ్రెస్ కార్యకర్తల కోసం ఉన్నారా అని అన్నారు. గ్రూపుల్లో వచ్చిన చాటింగ్ చూస్తే రమేష్ తప్పు ఏమీ లేదని భావిస్తున్నామని అన్నారు . తల్లితండ్రులు లేని అనాధ అయిన రమేష్ కు ఇందిరమ్మ ఇల్లు కూడా రాలేదు ములుగు జిల్లా కలెక్టర్ గారు ఇందిరమ్మ ఇండ్లలో ఏమి పరిశీలన చేస్తున్నారని అన్నారు తల్లిదండ్రులు భూమి లేని ఒక అనాధకే రాకపోతే ఇంకా ఎక్కడి న్యాయం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వంలో అని అన్నారు . కావాలనే ఆయనను భయభ్రాంతులకు గురిచేసి ఇబ్బందులు పెట్టి కేసులు పెడతామని ఇస చెప్పి తల్లిదండ్రులు లేని అమాయకులను చూసి ఈరోజు పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం కాంగ్రెస్ పార్టీ సీతక్క చేసిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో మండలానికి సంబంధించిన కాంగ్రెస్ కార్యకర్తలే చెప్పిందే విధంగా నేనే రాజు నేనే మంత్రిగా కార్యాచరణలు చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం అమలులో ఉందా లేక కాంగ్రెస్ రాజ్యాంగం నడుస్తుందా అని అన్నారు. ఏ మాఫియా చూసినా ములుగు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ హస్తం లేకుండా లేదని అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క హస్తం లేనిదే మాఫియా జరగదు అని అన్నారు. అభివృద్ధి విషయంలో ములుగు జిల్లా శూన్యంగా ఉందని సోషల్ మీడియా లో మాత్రం దేశంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఈ ఆత్మహత్యకు కారణం మంత్రి సీతక్క అనుచరులు కాంగ్రెస్ నాయకులే అని కుటుంబ సభ్యులు కూడా ఆరోపిస్తున్నారు.అని అన్నారు వెంటనే వీరిపై తగు చర్యలు తీసుకోవాలని,బాదిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలని. డిమాండ్ చేశారు లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ధర్నా కార్యకర్మలు చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణకర్ జిల్లా నాయకులు దొంతిరెడ్డి రవిరెడ్డి ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కన్నోజు సునీల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ ఇమ్మడి రాకేష్ యాదవ్ బజారు శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# కొత్తగా ఏర్పడిన కోహిర్ మునిసిపాలిటీలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు లేరు

**జహీరాబాద్, నేటిధాత్రి:**




కొత్తగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీ (ఎంవి) ప్రజలు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మరియు అతని సంతకం టోకెన్ మరియు టిపిఓ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడం వల్ల చాలా సమస్యలను మరియు వివిధ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కోహిర్ మండల్ మాజీ ఎంపిటిసి వార్డ్ నంబర్ 4 అనితా సుమిత్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కోహెర్ కొత్త మునిసిపాలిటీ స్థాపించబడిన తర్వాత, కోహిర్ ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. కోహిర్ మునిసిపల్ కౌన్సిల్ అధికారులకు ఈ సమస్యలను పరిష్కరించడంలో తెలియకపోవడం వల్ల, వీధి దీపాలు ఆపివేయబడటం మరియు ఐమాక్స్ లైట్లు సకాలంలో సర్దుబాటు చేయకపోవడం వంటి ప్రజల ప్రాథమిక సమస్యలు లాలా కుంట ప్రాంతంలోని ఐమాక్స్ లైట్లలో విద్యుత్ షాక్‌కు కారణమవుతున్నాయి, ఇది పెద్ద ప్రమాదానికి కారణమవుతుంది. అదనంగా, కాలువలు మరియు కల్వర్టులను సకాలంలో శుభ్రం చేయకపోవడం వల్ల, మురికి నీరు కొన్ని చోట్ల రోడ్లపై నిలిచిపోతోంది. దోమల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతోంది, దీనివల్ల ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతోంది, ఈ మురికి నీరు కారణంగా ప్రజలు వివిధ వ్యాధుల బారిన పడుతున్నారు. అదనంగా, మురుగునీరు మరియు డ్రైనేజీ లేకపోవడం వల్ల, చెత్త కుప్పలు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. అదనంగా, మొహల్లా బసంత్‌పూర్, అంబేద్కర్ చౌక్, చౌకి గోలా బండా, జహంగీర్ వాడా మరియు ఇతర రోడ్లతో సహా కోహెర్ మునిసిపాలిటీలోని ప్రధాన రహదారులపై ఉన్న గుంతల కారణంగా, వర్షపు నీరు కనిపిస్తోంది, దీని కారణంగా పాదచారులు నడవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనంగా, జనన ధృవీకరణ పత్రాలు మరియు ధృవపత్రాలు, ఇంటి బదిలీలు మరియు పునరుద్ధరణలతో పాటు ఇతర పనుల కోసం, ప్రజలు కోహెర్ మునిసిపల్ కౌన్సిల్ చుట్టూ తిరగాల్సి వస్తుంది, కానీ వారి ఫిర్యాదులను వినడానికి ఎవరూ లేరు. వారు కార్యాలయానికి రావడం లేదు, దీని కారణంగా వారు ప్రజలకు అందుబాటులో లేరు. ప్రజలు తమ సమస్యలను తెలియజేయడానికి వారికి ఫోన్ చేసినా, వారు సమాధానం ఇవ్వరు, ప్రజల ఫోన్ నంబర్లను బ్లాక్ లిస్ట్ చేసి, వాట్సాప్‌లో వారి సమస్యలను అడుగుతారు కానీ వాటిని పరిష్కరించరు. పరిమితి ఏమిటంటే, గత 6 నెలల్లో 3 మంది మున్సిపల్ కమిషనర్లు మారారు మరియు ఇప్పుడు ఒకే ఒక కమిషనర్ పనిచేస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించలేనివారే కాకుండా, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న అటువంటి అధికారులపై జిల్లా కలెక్టర్ మరియు %ఐహీూ% కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోహిర్ మునిసిపాలిటీ ప్రజల విజ్ఞప్తి. అటువంటి అధికారులను సస్పెండ్ చేయాలి మరియు ప్రజలకు సేవ చేసే మరియు ఏర్పడిన కోహెర్ మునిసిపాలిటీ అభివృద్ధికి మరియు ప్రజల ప్రాథమిక సమస్యలకు సేవ చేసే అటువంటి అధికారులను నియమించాలి.

# మహిళల రక్షణ,భద్రత మా లక్ష్యం




- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్

**సిరిసిల్ల, నేటిధాత్రి)**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్ బృందం కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థినిలకు గ్రామాల్లో పని చేసే ప్రదేశాల్లో మహిళలకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుంది.జూన్ నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 02 %ఖీ×=%లు,04 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

# వనపర్తి లో రోడ్ల విస్తరణ బాధితులకు సన్మానము చేసిన ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



**వనపర్తి నేటిదాత్రి:**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి మార్కింగ్ వాకింగ్ లో నష్టపోయే బాధితులు కలిసి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అధికారులతో కలిసివివేకానంద చౌరస్తా నుండి రామాలయం వరకు రోడ్ల విస్తరణలో నష్టపోయే బాధితుల అభిప్రాయాలను సేకరించారు ఎంతో కాలంగా కర్నూల్ రోడ్ లో రోడ్ల విస్తరణ పెండింగ్ ఉండడంతో కొత్త బస్టాండ్ దగ్గర రాజావారి పాలిటెక్నిక్ కళాశాల దగ్గర రోడ్డు చిన్నగా ఉ ండడంవల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వనపర్తి పట్టణ ప్రజల భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మెగా రెడ్డి నష్టపోయే బాధితులను ఒప్పించి రోడ్ల విస్తరణ చేపట్టడంపై ప్రజలు వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు .ఈసందర్భంగా రోడ్ల విస్తరణ కు ముందుకు వచ్చిన ఎస్ ఎల్ ఎన్ రమేష్ రాజు షబ్బీర్ వినోద్ లకు ఎమ్మెల్యే మెగారెడ్డి శాలువతో సన్మానము చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ ఆ ర్ డి ఓ రెవెన్యూ జిల్లా అధికారులు టౌన్ ఎస్సై హరిప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం సుబ్బరాజు చుక్క రాజు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు దక్కాకుల సతీష్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ డి వెంకటేష్ వ్యాపారస్తులు కూన వెంకటేశ్వర్లు బట్టల షాప్ ల యజమానులు తదితరులు ఉన్నారు

# ప్రకృతిని పూజించే పండుగ సిత్ల పండుగ



- గిరిజనుల ప్రకృతి ఆరాధనే సిత్ల.
- బంజారాల సంస్కృతీ -సిత్ల భవాని పండుగ.
- బంజారాలు ఎంతో పవిత్రంగా జరుపుకునే మొదటి పండుగ సిత్ల పండుగ
- సిత్ల పండుగ రోజును సెలవు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్న గిరిజనులు

**నేటిధాత్రి, మహబూబాబాద్-గార్ల**

గిరిజనుల కట్టు,బొట్టు వేషధారణ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు అతి పవిత్రంగా ఉంటాయి.ప్రకృతిని పూజించడం,ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత.ప్రతి సంవత్సరం పెద్ద పూసల కార్తె మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్ల పండుగను జరుపుకోవడం ఆనవాయితీ.సీత్ల పండుగను బంజారా జాతి మొత్తం ఒకే రోజున జరుపుకొని జాతీ ఐక్యతను చాటుతారు.పశు సంపదకు గాలికుంటు వ్యాధి రాకుండా, పశు సంపద బాగా వృద్ధి చెందాలని, వర్షాలు కూరవాలని, పంటలు సమృద్ధిగా పండాలని,ప్రకృతి కరుణించాలని,తండ ప్రజలందరిని దేవత సల్లగా ఉండేలా దీవించాలని, పశువులకు ఎటువంటి రోగాలు రాకూడదని,ఎలాంటి దుష్ట శక్తులు రాకుండా ఉండాలని, తండా వాసులు వారి పశువులను ఒకే చోటికి చేర్చి అందరు కలిసి సిత్ల భవాని (సాతు భవానీలను )దేవత ను బంజారాల సాంప్రదాయ పద్దతిలో పూజిస్తారు.పూర్వం గిరిజనులు ఎక్కువ సంఖ్యలో పసుపు సంపదను కలిగి ఉండి వ్యవసాయమే జీవన ఆధారంగా జీవించేవారు.తండాలో పశువులు, గోర్లు, మేకలు, కోళ్లు, పశు సంపద పెరగాలని, దూడలకు పాలు సరిపోను ఉండాలని,గడ్డి బాగా దొరకాలని, క్రూరమృగాల బారిన పడకుండా ఉండాలని, అటవీ సంపద తరగకూడదని సిత్ల భవాని మొక్కులు తీర్చుకుంటారు.ప్రకృతి ఆధారంగా తరతరాలుగా తండాలను ఏర్పరుచుకొని లంబాడిలు తమ మనుగడను కాపాడుకున్నారు. సిత్ల పండుగ సందర్భంగా వాంసిడో ను కన్నెపిల్లలు సిత్ల భవానీలకు సమర్పించడం ఆనవాయితీ.ఒకరోజు ముందు జొన్నలు, పప్పుధాన్యాలను నానబెట్టి తయారు చేసిన ఘుగ్రీ (గుగ్గిళ్ళు )నైవేద్యంగా సమర్పిస్తారు. దీనిని గిరిజనులు వాంసిడో (ప్రాచీన నైవేద్యం గా చెబుతారు. సిత్ల పండుగ ప్రకృతి ని ఆరాధించే సాంప్రదాయ పండుగ. పశు సంపద, అభివృద్ధి, ఆరోగ్యం, తండా సౌభాగ్యం కోసం సిత్ల యాడి పూజ చేయడం గిరిజనుల ఆనవాయితి. ఆషాడం లో జులై మాసంలో పెద్ద పూసాల కార్తె



లో మంగళవారం రోజున ఎంతో ఘనంగా సిత్ల పండుగ నిర్వహిస్తారు. లంబాడిలు తరతరాలుగా ఏడుగురు దేవతలను కొలుస్తారు. (1)మేరమ్మ 2)తుల్జ 3)సిత్ల 4)అంబా భవాని 5)హింగ్లా 6) ద్వాళాంగర్ 7)కంకాళి ఏడుగురు దేవతలతో పాటు ముందు భాగంలో లుంకడియా దేవుడిని ప్రతిష్టించి పూజలు చేసి నైవేద్యం సమర్పిస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్ళు (ఘుగ్రి ), పాయసం (లాప్సీ )సమర్పిస్తారు. కోళ్లు, మేకలు బలి ఇచ్చి వాటిపై నుంచి పశువులను దాటిస్తారు. అలా చేస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండుతాయని బంజారాల నమ్మకం. సిత్ల యాడి దేవతను పూజించే క్రమంలో పెద్దమనిషిని పూజారిగా ఉంచి, అతని చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా జులై 8న మంగళవారం రోజు బంజారాలు నిర్వహించే సిత్ల పండుగ రోజున సెలవు ప్రకటించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

# మట్కా స్థావరాలపై పోలీసుల దాడులు



**జహీరాబాద్ నేటిధాత్రి:**

సంగారెడ్డి జహీరాబాద్ పట్టణంలో మట్కా నిర్వాహకులను, మట్కా ఆడుతున్నవారిని స్థానిక తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు పట్టణ ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని శాంతినగర్, రాంనగర్ కాలనీలలో పోలీసులు దాడులు నిర్వహించి నలుగురు మట్కా నిర్వాహకులను, ఐదుగురు మట్కా ఆడుతున్నవారిని అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్దనుంచి ఐదు సెల్ఫోన్లు, రూ.9,700 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**నేటి ధాత్రి, చర్ల**




జూన్ 4వ తేదీన హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోవు సభలో 15000 వేల మంది గ్రామస్థాయి నాయకుల సమక్షంలో ఏర్పాటు చేయబోయే జై బాబు జై భీమ్ జై సంవిధాన్ భారీ బహిరంగ సభకు ప్రధాన అతిథిగా భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జు న ఖర్గే హాజరుకానున్నారు అలాగే ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ఇతర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు జిల్లా అధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్లు వైస్ ప్రెసిడెంట్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శులు మరియు అనేకమంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నరు కావున ఈ భారీ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా మనవి చేస్తున్నామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు

# కాంగ్రెస్ నాయకుని పరామర్శించిన ఎమ్మెల్యే



**రాయికల్, నేటిధాత్రి**

రాయికల్ మండల పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పు లక్ష్మణ్, తండ్రి. ఉప్పు లచ్చన్న ఇటీవల గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. మాజీ మునిసిపల్ చైర్మన్.మోర హనుమాన్లు. కోల శ్రీనివాస్. పాదం రాజు. గురువారం పార్టీ కార్యకర్త లు కలిసి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నేడు ఎల్బీ స్టేడియంలో గ్రామస్థాయి కాంగ్రెస్ నేతల ఆత్మీయ సమ్మేళనం

**జైపూర్, నేటిధాత్రి:**



శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జై బాపు - జై భీమ్ -జై సంవి ధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిం చనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఐఎన్టియుసి నేతలు పిలుపునిచ్చారు.ఈ సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొననున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులంతా పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.ఐఎన్టియుసి రాష్ట్ర నేత,తెలంగాణ ప్రభుత్వ మినిమం వేజస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్,ఎస్ సి ఎం ఎల్ యు సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ జైపూర్ లో మీడియాతో ఈసందర్భంగా మాట్లాడుతూ..గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి మంచి ప్రాధాన్యత ఉంది.కానీ అందర్నీ ఒక వేదికపైకి తీసుకురా వడం అనేది చాలా అవసరం. జూలై 4న జరిగే ఈ సభలో కాంగ్రెస్ పార్టీని నమ్మి నిస్వార్థంగా పని చేస్తున్న నాయకులకు అర్థవంతమైన ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. సెంట్రల్ నాయకులు, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు,పార్టీలోని అందరూ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.మల్లికార్జున ఖర్గే స్వయంగా ఈసమావేశంలో పాల్గొనడం మా అందరి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.అలాగే పార్టీ శ్రేణుల మద్దతును సమీకరించుకునే గొప్ప అవకాశం అని తెలిపారు.అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు,ఐఎన్టియుసి మిత్రులు అందరు కూడా తప్పకుండా పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మంత్రిని కలిసిన కోట ధనరాజ్

**జహీరాబాద్, నేటిధాత్రి:**



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రోడ్డు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ .గారి ని మినిస్టర్ కోటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసిన ఝరాసంగం మండల కొల్లూరు గ్రామానికి చెందిన డా.కోట ధన్ రాజ్ గౌడ్ సామాజికవేత్త.మంత్రి మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో విద్యా వ్యాపార సంస్థలు రాణించాలన్నారు డా.ధన్ రాజ్ గౌడ్ చేస్తున్న సేవల్ని మంత్రి వారిని అభినందించి తమ సేవలను ఇలాగే కొనసాగించాలన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ

## గాలి వానకి పాఠశాల ఆవరణంలో విరిగిపడిన చెట్ల కొమ్మలు

**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలం ముదిగుంట జడ్పీఎస్ఎస్ హైస్కూల్ లో రాత్రి వీసిన గాలికి వానకి చెట్టు కొమ్మలు విరిగి స్కూల్ ఆవరణంలో పడి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారడం జరిగింది.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలకూడదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్ కి విషయం తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందితో చెట్ల కొమ్మలు తొలగించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది.



వీరు చేసిన మంచి పనికి పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన

**శాయంపేట, నేటిధాత్రి**

శాయంపేట మండలంలో గల తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వంగర సాంబయ్య తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు మాట్లాడుతూ 1995 వ సంవత్సరంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యం లో మూడు లక్షల సొంత రూపాయలతో బస్టాండ్ నిర్మించామని 2020,21, 22,23 వ సంవత్సరంలో రోడ్డు వెడల్పు భాగంగా బస్టాండ్ ను తొలగించాలని అప్పటి అధికారులు,ఎమ్మెల్యేను వేడుకున్నారు.మేం భవిష్యత్తులో ఈస్థలం లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ చేసుకుంటామని చెప్పడంతో మీకు అనుమతి ఇప్పించే బాధ్యత మాదే అని ఒప్పు కున్నారు.



దానిలో భాగంగానే బస్టాండ్ తొలగించామని అన్నారు.అట్టి స్థలంలో ఇతరులకు ఎలాంటి కట్టడాలకు అనుమతులు ఇవ్వకూడదు అని ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కొరకు వినతి పత్రం అంద జేశారు ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు పత్తి శీను, బూర లక్ష్మీనారాయణ, తుమ్మ ప్రభాకర్, మామిడి మారుతి, గొట్టిముక్కుల రమేష్,బత్తుల శ్రీధర్, బాసని లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ



- ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్
- కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి జిల్లా విపత్తును ఎదుర్కొనే చర్యలపై అధికారులతో సమీక్షించిన ఎన్డీఎంఏ అధికారుల బృందం



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి:** విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ సాధ్యమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఎన్డీఎంఏ) సీనియర్ అధికారుల బృందం పేర్కొంది. ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్, అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్లు వసీం ఇక్బాల్, డాక్టర్ గౌతమ్ కృష్ణ, సంధ్యా, అనుమా, గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక నవీకరణ, డిజాస్టర్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ కార్యకలాపాలు, విపత్తు ముప్పు తగ్గింపుతో పాటు భవిష్యత్తు విపత్తులను ఎదుర్కొనే వ్యవస్థ పటిష్టత తదితర అంశాలపై సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించారు.మాక్ డ్రిల్స్ నిర్వహణ సామర్థ్య నిర్మాణంపై అధికారులకు శిక్షణ, సమన్వయం వంటి అంశాల్లో జిల్లాలో చర్యలపై కూడా చర్చించారు. వరదల సమయంలో బాధితులకు చేయూతనివ్వడం, పునర్మిర్మాణ చర్యల్లో అధికార యంత్రాంగం చూపిన చొరవను కూడా బృందం సభ్యులు ప్రశంసించారు.ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే సరైన సన్నద్ధత విషయంలో ప్రతి శాఖా తమదైన ప్రత్యేక విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం కీలకమని చెప్పారు. చట్ట ప్రకారం కొత్తగా పట్టణ విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రకృతి వైపరీత్యాలపై రియల్టైమ్ హెచ్చరికల వ్యవస్థలో సచేత్ కీలక మైలురాయి అని, ఈ యాప్ పై అధికారులతో పాటు ప్రజలకు ముఖ్యంగా గ్రామస్తులలో అవగాహన కల్పించాలని సూచించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఏఐ, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను పొందుపరచడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఆపద మిత్ర, ఇతర వలంటీర్ సేవలకు ముఖ్యంగా యువతను ప్రోత్సహించాలని ఎన్డీఎంఏ అధికారుల బృంద సభ్యులు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో విపత్తు నిర్వహణ ప్రణాళికలతో పాటు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి మరియు జాతీయ విపత్తు తగ్గించే నిధిని కూడా అందిస్తుందని తెలిపారు.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ

జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, విపత్తుల సమయంలో చేపట్టే . చర్యలు, సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలపై వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవున్నట్లు తెలిపారు. గత సంవత్సరం వరదల వల్ల ఆకేరు వాగు నీటి వరద వల్ల 40 మంది ప్రయాణికులతో ఉన్న బస్సు నీటిలో దిగ్బంధం కాగా స్థానికుల సహకారంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా బయటికి రావడం జరిగిందన్నారు. గోదావరి కృష్ణ నదుల మధ్యలో వరంగల్ జిల్లా ఎత్తైన ప్రదేశంలో ఉన్నందున వరద ముప్పులేదని, అధిక వర్షాలు కురవడం వల్ల వరద సంభవించే అవకాశం ఉందని, అందుకు నగరంలోని ప్రధాన నాలాలను డీసిల్టేషన్ చేయడం జరిగిందన్నారు. గతంలో రాజులు నిర్మించిన గొలుసు చెట్టు చెరువులలో వర్షపు నీరు చేరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నగరం ముంపు గురి కాకుండా స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని తొలగించడం జరుగుతున్నదని అన్నారు. వర్షపు నీరు చేరుకొనుటకు గాను చెరువులలో పూడికలు తీయడం జరిగిందన్నారు. ఇటీవల భూకంపం సంభవించినప్పుడు జిల్లాలో రిచేట్ స్కేల్ పై 3.5 నమోదైందని, ప్రభుత్వం ద్వారా జిల్లాలో నిర్మిస్తున్న 10 వేల ఇందిరమ్మ గృహాలకు భూకంపం వల్ల నష్టం వాటిల్లకుండా సాంకేతికత అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు సహాయం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం ద్వారా ఆపద మిత్ర కింద 179 వాలంటీర్లను శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈసారి జిల్లాలో ముందస్తుగా జూన్ నుంచి వర్షాలు కురుస్తున్నందున అధికంగా వర్షాలు పడే అవకాశం ఉందని, విపత్తులు రాకముందే ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాస్థాయిలో అన్ని మండలాలు, గ్రామస్థాయిలో కమిటీలను తహసీల్దార్ అధ్యక్షతన ఏర్పాటు చేశామని, అదనపు కలెక్టర్ను విపత్తుల జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లోని గ్రా మాలపై ప్రత్యేక దృష్టి సారించామని. శిథిలావస్థలో ఉన్న గృహాలను, పాఠశాలలను ముందస్తుగానే గుర్తించి అవరమైతే వారిని ఇతర ప్రాంతాలకు తరలిస్తామని కలెక్టర్ అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు గ్రామాల్లో టామ్ టామ్ ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. పీహెచ్సీలలో తగినంత ఔషధాలు అందుబాటులో ఉంచినట్లు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్ల భవనాల శాఖ ద్వారా బ్రిడ్జిలు, కల్వర్ట్ లు ఇరువైపులా బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

### జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ

బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ద్వారా నగరంలో విపత్తును తక్షణమే ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 27 మంది, సిబ్బంది వాహనాలు బోట్లు రోప్స్ తదితర అన్ని ఎక్విప్మెంట్తో సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రేటర్ వరంగల్లో 170 చెరువులు ఉన్నాయని, 5 ప్రధాన నాలాలను డిసిల్టేషన్ చేయడం జరిగిందని, ప్రభుత్వ నిధులచే నాలాలను అభివృద్ధి, బలోపేతం చేయడం వల్ల నగరంలో ముంపు తగ్గిందన్నారు. తక్షణ సహాయార్థం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో రెస్పాన్స్ టీమ్లను చేయడం జరిగిందన్నారు. నగరంలో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి, నోటీసులు అందించి, గృహాలను తొలగించడం జరుగుతుందన్నారు. 2023లో వరదలు సంభవించినప్పుడు 2200 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఉచితంగా భోజనం, దుప్పట్లు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.అగ్నిమాపక, పంచాయతీ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ, పోలీస్, వ్యవసాయ శాఖల ద్వారా వరదలు సంభవించినప్పుడు చేపట్టే చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో పేద పిల్లలకు 25-శాతం సీట్లు ఇవ్వాలి

- మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ

**పరకాల, నేటిధాత్రి**

ప్రైవేట్ స్కూళ్లలో పేద పిల్ల లకు 25% సీట్లు కేటాయించి, విద్యా హక్కు చట్టం అమలు చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస.ఉపేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్రం రూపొందించిన విద్యా హక్కు చట్టం 2009 అమల్లోకి వచ్చినప్పటికీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదని ప్రశ్నించారు. విద్యాహక్కు చట్టం 2009లోని సెక్షన్ 121సీ ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చొరవతీసుకొని ప్రైవేట్ స్కూల్ లలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి

- ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దందాపై స్పందించని ఎంఈఓ

**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దందాపై స్పందించని ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు డిమాండ్ చేశారు.నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి,ఫీజుల దోపిడీ కొనసాగిస్తున్న,అనుమతి లేకుండా పుస్తకాలు అమ్ముతున్న స్థానిక ఎంఈఓ ఏమాత్రం పట్టించుకోవడంలేదని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఆర్థిక దోపిడిని అరికట్టాలని కోరుతూ నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్త నాగరాజు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు



విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ,ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న స్థానిక విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.స్థానిక ఎంఈఓకు అనేక మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.తక్షణమే ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలతో కుమ్మక్కైన నర్సంపేట ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లపల్లి రాకేష్ పాల్గొన్నారు.

## గురిజాల హైలెవల్ బ్రిడ్జి వంతెనకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి

- హర్షం ప్రకటించిన గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక



**నర్సంపేట, నేటిధాత్రి:**

నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో పెద్దం చెరువు వద్ద శిథిలావస్థలోనున్న గురిజాల నుండి నర్సంపేట పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో లోలెవల్ వంతెన స్థానంలో 3.20 కోట్ల రూపాయలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు.కాగా గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గొలనకొండ వేణు,ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి పెద్దం చెరువు లోలెవల్ వంతెన ప్రమాదకర పరిస్థితులలో నీటి ఉధృతితో రాక పోకలు నిలిచిపోయి ఆరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు గుర్తుచేశారు. ఎమ్మెల్యే దొంతి శంకుస్థాపనతో ఆ కష్టాలు తీరానున్నాయని తెలిపారు. గురిజాల నుండి కోనాపురం వెళుటకు గ్రామ ప్రజలు, రైతులు రోడ్డు లేక అవస్థలు పడేవారని దీంతో మహేశ్వరం క్రాస్ నుండి గురిజాల, ఎంపీటీసీ రోడ్ మీదుగా కోనాపురం వెళ్ళుటకు 3.10 కోట్లతో బీటీ రోడ్డుకు కూడా శంకుస్థాపన చేయడం వారు సంతోషం వెలిబుచ్చారు. గురిజాల గ్రామంలో సీసీ రోడ్లు కాక మిగిలిపోయిన వీధులన్నీ వర్షాకాలంలో బురదమయం అయ్యి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుపుతూ అందుకు గాను సీసీ రోడ్లు వేయించాలని ఎమ్మెల్యే మాధవరెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు వేణు,రాజేందర్ గౌడ్ పేర్కొన్నారు.

## పంటల భీమా అమలు చేసి రైతును రక్షించాలి



**పరకాల, నేటిధాత్రి**

రైతుల రక్షణ కొరకు పంటల బీమా అమలు చేసి వారి భద్రతకు తోడ్పడాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు ప్రభుత్వాన్ని కోరారు.గురువారం రోజున రైతులతో కలిసి పరకాల ఆర్డీఓ కే. నారాయణ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభమైన ఇంతవరకు పంటల బీమా అమలు లేక రైతులు తీవ్ర నష్టపోతున్నారని అన్నారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే రైతులు అప్పులు తీర్చలేక,యజమానికి కౌలు చెల్లించలేక,తదుపరి పంటలకు పెట్టుబడి లేకుండా, కుటుంబ ఖర్చులకు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఒకసారి పంట నష్టపోయిన రైతు తిరిగి స్థిర పడటానికి మూడు నాలుగు వంటకాలాల సమయం పడుతుందని,అలాంటి పరిస్థితుల్లో పంటల బీమా రైతుకు ఒక రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పంట రుణమాఫీ,రైతు భరోసా పథకాలతో రైతులకు మంచి సంకేతాలు పంపిందని,అదే స్ఫూర్తితో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరి పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు,రవీందర్,రఘు,కానూరు వీరస్వామి,రైతులు పాల్గొన్నారు.

## అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే సభను విజయవంతం చేయాలి

**మొగుళ్ళపల్లి నేటిధాత్రి** జులై 4న ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభ దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున కరిగే నేరుగా ముఖాముఖి సమావేశం కానున్నారని మొగుళ్ళపల్లి టౌన్ అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు సభను విజయవంతం చేయాలని తెలిపారు ఇదే మొదటి ప్రయత్నంగా ఈ ఈ వినూత కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రాన్నే తొలి గౌరవం దక్కినట్లు అని ఆయన తెలిపారు ఈ తరహా కార్యక్రమాలను అనంతరం దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు వివరించారు ఇంతటి ముఖ్యమైన సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారని తెలిపారు ముఖ్యంగా గ్రామ శాఖ అధ్యక్షులు మొగలపల్లి మండల పరిధిలోని గ్రామ శాఖ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు సమన్యాయంతో సభకు హాజరై విజయవంతం చేయాలని ఖర్గేతో



ప్రత్యక్షంగా మాట్లాడే అరుదైన అవకాశం ఇది అందరి బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు

## కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, నేటిధాత్రి:**

నర్సంపేట పట్టణంలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు గుండెబోయిన కొమురయ్య కుమారులు శివకోటి,హరి ప్రసాద్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా కూర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సభ్యులు రాయుడి రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేను ముద్దల శ్రీధర్ రెడ్డి,ప్రచార కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, దేవుడు సదానందం, గంప రాజేశ్వర్, రావుల సతీష్, బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, పైసా ప్రవీణ్,11వ వార్డు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## అంతిమ యాత్రలో పాల్గొన్న నాగుర్ల

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామంలో గురువారం గుండెపోటుతో మరణించిన గండు శ్రీహరి గౌడ్ (85) అంతిమ యాత్రలో తెలంగాణ రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు (నవత వెంకన్న ) పాల్గొన్నారు. మృతుని కుమారుడు గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు గండు శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ..ఓదార్చారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. నాగుర్ల వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్



కమిటీ మాజీ చైర్మన్ కొదారి రమేష్ యాదవ్, సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి తదితరులున్నారు.

## టిడిపి మాజి ఎంపీటీసీ ఎమ్మెల్యే మెగారెడ్డి సమీక్ష ములో కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**వనపర్తి నేటిదాత్రి:** గోపాల్ పేట్ మండల కేంద్ర నికి చెందిన టిడిపి మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య వనపర్తి ఎమ్మెల్యే తూ డి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు యాదవ సంఘం అధ్యక్షుడిగా ఈ కార్యక్రమంలో టిపిసిసి వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్,ఉమ్మడి గోపాల్ పేట్ మండలలా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పోలికపాడు సత్య శీలా రెడ్డి,.మాజీ జెడ్పిటిసి మంద భార్గవి కోటీశ్వర్ రెడ్డి, శివన్న,గంట వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.గోపా.ల్ పేట యాదవ సంఘము అధ్యక్షులు శ్రీశైలంమును శాలువతో ఎమ్మెల్యే మెగారెడ్డి.సన్మానించారు తెలుగుదేశం పార్టీనేత రామచంద్రయ్య కాంగ్రెస్ పార్టీలో చేరి న దుకు ఎమ్మెల్యే మెగారెడ్డి అభినందించారు



## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న కెటిఆర్ సేన

**గణపురం, నేటిధాత్రి** గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఒద్దుల రాంరెడ్డి ఇటివల కాలంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి మరణించిగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకి మనోధైర్యం కల్పించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్యఅనుచరులు కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్ . ఈ కార్యక్రమంలో కెటిఆర్ సేన రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శిలం స్వామి, భూపాలపల్లి జిల్లా కెటిఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి ,వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేష్ ,మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు తరుణ్ నాయక్ ,నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు జిల్లా ప్రదాన కార్యదర్శి ఆశోక్ ,సోషల్ మిడియా ఇంచార్జ్ దేవేందర్ పటెల్ ,మండల అధ్యక్షులు తిరపతి,రాకేశ్ ,దిలీప్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రక్షణ లేని పశువుల ఆసుపత్రి



- శిథిలావస్థలో కూలుతున్న చెట్లు పగులుతున్న గోడలు..
- 50 సంవత్సరాల పశువుల ఆసుపత్రి,
- పశువుల ఆరోగ్యం కాదు ఆస్పత్రికి వస్తే అనారోగ్యమే,
- మండల కార్యాలయాలను పట్టించుకున్న నాయకులు కనీసం దయ చూపలేదు,
- చికిత్స కేంద్రంపై కూలిన వృక్షం తప్పిన ప్రాణాపాయం,
- అధికారులు స్పందించాలని కోరుతున్న రైతులు,

**రామయంపేట్ నేటి ధాత్రి** రామాయంపేట రాజకీయ పట్టణమే కానీ అభివృద్ధికి ఆమడ దూరంలో కొనసాగుతున్నది 50 సంవత్సరాలు గా నిర్మించిన మండల ప్రజా పరిషత్ పురాతన బ్లాక్ ఆఫీస్ భవనాలను తొలగించి నూతనంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం నిర్మించిన నాయకులు పై అధికారులు శిథిలవస్తులో ఉన్న మూగజీవాల చికిత్స కేంద్రాన్ని ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని ప్రజలు అంటున్నారు నల్ల పోచమ్మ గుడి వెనుకకు ఆనుకొని ఉన్న రామాయంపేట పశువుల ఆసుపత్రి ఇప్పటివరకు కూడా ఎటువంటి మరమ్మత్తులకు కనీస అవసరాలకు నోచుకోకపోవడం విచారకరం ముందు భాగంలో శిథిలమైపోతున్న రెండు గదులు దానికి ఉన్న మెయిన్ గేటు అలాగే వదిలేసి వెనుక వైపు నుంచి చికిత్స కార్యక్రమాలు చేపడుతుండడంతో ఈ రెండు గదుల్లో అసాంఘిక కార్యకలాపాలు తాగుబోతులకు ఆలవాలంగా మారిందని స్థానికులు అంటున్నారు పశువులు మధ్యలో తగ్గిపోయిన చాలామంది రైతులు పాడి రైతులు గేదెలను ఆవులను పెంచుకుంటున్నారు అలాగే ఇంటిలో పెంచుకునే కుక్కలు చికిత్స కొరకు పశ్వాసుపత్రి ఎంతైనా అవసరం ఉంది విలువైన మందులు ఇంజక్షన్లు నిల్వ చేసుకోవడానికి ఉన్న ప్రధాన గది నాచు గోడల పగుళ్లు వర్షం పడితే రక్షణ లేదని వైద్యాధి కారులు వాపోతున్నారు ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు మంగళవారం రోజు రాత్రి ఆసుపత్రి ఆవరణలో ఉన్న పెద్ద చెట్టు వానకు విరుచుకు పడడంతో పశువులకు చికిత్స చేసే షెడ్డు పూర్తిగా కూలిపోవడం జరిగింది ఒకవేళ అది చికిత్స సమయంలో పడి ఉంటే డాక్టర్ తో పాటు రైతులు గేదలు కూడా మరణించేవని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు ఆరోగ్యకరమైన ఆసుపత్రిని అనారోగ్యకరంగా మార్ ఉన్న పరిస్థితులను గుర్తించి దానికి మరమ్మత్తులు కొత్త చెట్టు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు

## షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన భూమి కబ్జా పై ఎంపీడీవోకు ఫిర్యాదు

♦ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**మహాదేవపూర్, నేటిధాత్రి** మహాదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ మరియు షెడ్యూల్ కులాల నిర్మాణం కోసం కేటాయించిన భూమిని కబ్జా చేయడం సరికాదని మహనీయులు మనకు హక్కులు కల్పిస్తే వారి పేరున ప్రభుత్వాలు స్థలాలు ఇస్తే మహనీయుల స్థలాలను కబ్జా చేయడం సరికాదని షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కబ్జా చేయడం చాలా దుర్మార్గమని గతంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు పోయిన ఇప్పటివరకు స్పందించకపోవడం అధికారుల య్యొక్క పనితీరు ఎలా ఉందో స్పష్టంగా తెలుస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన స్థలాలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ ఎడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చేకూర్తి శ్రీనివాస్ సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడీ బాట

✸ గర్భిణీలు బాలింతలకు పోషకాహార లోపం అవగాహన సదస్సు



**మరిపెడ, నేటిధాత్రి** చిన్నారుల ఎదుగుదల, గర్భిణి,బాలింతల మహిళల ఆరోగ్యానికి అంగన్వాడి కేంద్రాలు భరోసగా నిలుస్తాయని, పిల్లలు గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సెంటర్ ను కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ గొల్లపల్లి రాణి అన్నారు. మండలంలోని రాంపురం గ్రామంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు, అంగన్వాడీ ముద్దు ప్రవైట్ స్కూల్ వద్దు అని నినాదాలతో తల్లిదండ్రులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 సంవత్సరాలు నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని, అంగన్వాడీ సెంటర్ పిల్లలు మానసిక శారీరక ంగా అభివృద్ధి జరగటానికి అట పాటలతో పాటు విద్య ను బోధిస్తార న్నారు.గ్రామంలో గర్భిణీలు, బాలింతలు,పిల్లలు అంగన్వాడీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని గర్భిణీలు బాలింతలకు తల్లి తండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ యం.యశోద, జి.లలిత ఆయా నాగమ్మ, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పెన్నులు బుక్కులు పంపిణీ



**మందమర్రి నేటిధాత్రి**
అందుగులపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు బ్యాగులు పంపిణీ చేసిన బిజెపి నాయకులు మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం అందుగుల పేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు బిజెపి రాష్ట్ర యువ నాయకులు దారా రవి సాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు బ్యాగులు నోటుబుక్కులు పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షులు నగనూరు వెంకటేష్. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే కాకుండా విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి భారతీయ జనతా పార్టీ తరపున కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే బిజెపి నాయకులు రవి సాగర్ రావు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనటువంటి బ్యాగులు, పెన్నులు నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు మునుముందు ఏమైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అందుగుల శ్రీనివాస్ మండలాధ్యక్షుడు జనార్ధన్ ఇన్చార్జ్ సంజీవరావు కన్వీనర్ అక్కల రమేష్ పట్టణ అధ్యక్షుడు నరేష్ సంతు రామ్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు


## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి**
బుధవారం భూపాలపల్లి రూరల్ మండలంలోని ఎస్.ఎన్.కొత్తపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జంగా రాణి, నాలుక రామ్మూర్తి, తరగంప కరుణలత ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు, ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు, ఏమైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా?, ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. మండలంలోని కాల్వపల్లి వద్ద ఉన్న ఇసుక స్టాక్‌పాయింట్ నుండి ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించారు. వర్షాలు వల్ల మురుగు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యం కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబం తప్పని సరిగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వ్యాప్తి జరుగకుండా నియంత్రణ చర్యలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఎంపిడిఓ నాగరాజు, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలపై అక్రమ దాడులు ఆపాలి

- అడవుల్లో నివాసం ఆదివాసీల హక్కు
- సెల్ఫోన్లను ఎత్తుకెళ్లే హక్కు ఫారెస్ట్ అధికారులకు ఎక్కడిది.
- సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు.



**భూపాలపల్లి నేటిధాత్రి**
అడవుల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవించడం ఆదివాసుల హక్కు అని, ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల అక్రమ దాడులు ఆపాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు మహా ముత్తారం మండలంలోని ఆదివాసులపై పారెస్ట్ అధికారులు చేస్తున్న దాడులను ఉద్దేశించి గురువారం బంధు సాయిలు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు కార్పొరేటు మతోన్మాద ఆదివాసి ప్రజా వ్యతిరేక విధానాల అనుసరిస్తూ దాడులు చేస్తున్న కారణంగా చతిస్గఢ్ లోని ఆదివాసీలు బతుకు జీవుడా అంటూ పొట్ట చేత పట్టుకొని తెలంగాణలోని అటవీ ప్రాంతాలలో గూఢాలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారని, అదే మాదిరిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తాల మండలం పెగడపల్లి రేంజ్ పరిధిలోని పేగడపల్లి గ్రామ సమీపంలో గత కొన్ని సంవత్సరాలుగా వలసదివాసులు నివాసం ఉంటున్నారని వారు అన్నారు, వేరొక రాష్ట్రం నుంచి వచ్చిన వారు ఇక్కడ ఉండడానికి వీలు లేదు అనే కారణంగా ఫారెస్ట్ అధికారులు పదేపదే వారిపై దాడులు చేస్తూ వారి గుడిసెలను కూల్చివేస్తూ, వారిని విపరీతంగా కొడుతూ, వారి పంట సామాగ్రిని, అదేవిధంగా బట్టలు, సెల్ ఫోన్లు ఇతర జీవితాల వస్తువులను మొత్తం ఎత్తుకెళ్తూ ఇవ్వకుండా నరకయాతన పెడుతూ ఇబ్బందుల గురిచేస్తు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు, వలస ఆదివాసీలు భారత పౌరులు కాదా, వారికి జీవించే స్వేచ్ఛ హక్కు లేదా వారు ఎక్కడికి పోయి బతకాలి అని ప్రశ్నించారు, భారత రాజ్యాంగమే ఆదివాసీలకు ఎక్కడైనా స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిందని వారిపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని మండిపడ్డారు.వెంటనే ఆదివాసీలపై పారేస్తా అధికారుల అక్రమ దాడులు ఆపాలని వారి నుండి ఎత్తుకెళ్లిన వస్తువులు సామాగ్రిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలి



**వనపర్తి నేటిదాత్రి:**
ఉపాధ్యాయుల సంఘం సభ్యత్వ నమోదులో పెద్దమందడి మండలంలోని జగత్ పల్లి మునిగిళ్ళ పెద్దమందడి వెల్టూరు మద్దిగట్ల మోజర్ల విరాయపల్లి పామిరెడ్డిపల్లి బలిజపల్లి చిన్న మందడి అల్వాల దొడగుంటపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో తపస్ సభ్యత్వాన్ని చేయించుకున్నారని. తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి తెలిపారు ఏకీకృత సర్వీస్ నిబంధనలు ను క్లియర్ చేసి ఉప విద్యాధికారి డైట్ లెక్చరర్స్ ఎంఈఓ ప్రమోషన్లు ఇచ్చి ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెద్దమందడి మండల ఇంచార్జ్ నర్మదా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్ మండల గౌరవ అధ్యక్షులు మధుసూదన్ తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగపూర్ ఈశ్వర్ రవికుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క రమేష్ మండల కార్యదర్శి తిరుపతి సురేష్ రవి తదితర తపస్ బృందం తపస్ సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ భవనాన్ని మరియు శిక్షణ కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీహరి

✸ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, నేటిధాత్రి:**
హైదరాబాద్ లోని చార్మినార్ మోతి గల్లి లోని సెట్విన్ ఇనిస్టిట్యూట్ లోని శిక్షణ కేంద్రాన్ని మరియు హైదరాబాద్ లోని ఖైరతా నగర్ కాలనీ,పురాణి హవేలీ సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్రపశు సంవర్ధక,డైరి డెవలప్మెంట్,క్రీడలు,యువజన మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా??వాకిటి శ్రీహరి,తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి సందర్శించారు.వారితో పాటు సెట్విన్ ఎం.డి.వేణుగోపాల్ రావు మరియు సెట్విన్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న గదిలో తరగతులు నిర్వహించవద్దు



**జహీరాబాద్ నేటిధాత్రి:**
జిల్లాలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల్లో తరగతులు నిర్వహించవద్దని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. శిథిల గదులు ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మనాక్షి నటరాజన్‌తో కలిసి వర్క్‌షాప్ లో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా



**జహీరాబాద్, నేటిధాత్రి:**
జహిరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మహారాష్ట్రలోని సేవాగ్రామ్, గాంధీ ఆశ్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో మహిళలు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించేందుకు నేర్చుకోవలసిన అంశాలపై ఐదు రోజుల వర్క్‌షాప్ లో రాజకీయ భాగ్యస్వామి కావడానికి మహిళలకు ఉన్న అడ్డంకులు తొలగించుకునేలా బూత్ స్థాయిలో వెళ్ళి మహిళలు ఒక సమూహమును ఏర్పరచుకొని నాయకులుగా ఎదగాలని రాజకయాన్ని ప్రభావితం చేసే శక్తిగా మారి, మరోవైపు రాజకీయ పార్టీలో మహిళా శక్తిగా అవతరించాలని ముఖ్య అతిధులు అన్నారు.దేశ, రాష్ట్ర రాజకీయ పాండితులచే అనేక సెషన్స్ ను నిర్వహించడం జరిగింది.భారతదేశం నుండి ఈ కారిక్రమంలో నలభై మంది మహిళలు ప్రత్యేక ఆహ్వానం మరియు అనేక ప్రక్రియల ద్వారా ఎంపిక చేయబడిన వారిలో తెలంగాణ రాష్ట్రం నుండి శ్రీమతి అస్మా గారు మరియు విజయలక్ష్మి పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించడం అభినందనీయం



- మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు
- ఆర్కేపి యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ పేదల కోసమే.
- యువత జనం కోసం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేష్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల ఠాగూర్ స్టేడియం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే 40 మంది విద్యార్థులకు రామకృష్ణాపూర్ యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారంతో డబ్బులు సేకరించి మున్సిపాలిటీ కమీషనర్ గద్దె రాజు చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్ లు అందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు అందించడం అభినందనీయమని కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కు సంబంధించిన సమస్యలు కమిషనర్ కు వివరించగా కమీషనర్ రాజు సమస్యల పరిష్కారం కోసం స్కూల్ చుట్టూ కంచె, గేట్ ఏర్పాటు చేస్తామని అన్నారు.యువత జనం కోసం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ.. యువత స్వచ్ఛంద సేవా సంస్థ కు సహాయం చేస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఆర్కేపీ యువత జనం కోసం పేదల కోసమే పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు గణేష్ యువత ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి , కార్యదర్శి కరుణాకర్ పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం బహిరంగ సభను విజయవంతం చేయండి



➤ మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా??ఎ.చంద్రశేఖర్

**జహీరాబాద్, నేటిధాత్రి:**
జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమేళనం నిర్వహిచబడుతుంది.ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి డా??చంద్రశేఖర్ సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేసి ఈ బహిరంగ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్,రామలింగారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి,మాక్సూద్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ,సామెల్,మరియు కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,రచన్న, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో నీటి కటకట



**జహీరాబాద్, నేటిధాత్రి:**
మిషన్ భగీరథ నీరు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది దీనికంతటికి కారణం అధికారుల నిర్లక్ష్యం అలసత్వం అసలు పట్టింపు లేకుండా వ్యవహరించడంతో నెలలో ఎన్నోసార్లు నీరు బంద్ కావడం జరుగుతుందిలి దీంతో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అధికారుల పనితీరుపై ప్రజా ప్రతినిధులు ఓ కన్ను వేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు నాయకులే నాలుగు గ్రూపులుగా ఉండడమే దీనికి అంతటికి కారణంగా భావిస్తున్నారు. అధికారులకు నాయకుల గ్రూప్ తగాదాలతో ఎవరు పట్టించుకోరు అనే విషయం తెలుసుకున్న అధికారులు దానిని ఆసరాను చేసుకొని జహీరాబాద్ లో అధికారుల నిర్లక్ష్యం చాలా పెద్ద ఎత్తున కనిపిస్తుంది. కావున అధికారులను పనితీరుపై జహీరాబాద్ లో లీడర్ లు అని చెప్పుకుంటున్న నాయకులు అధికారుల తీరు పై సమీక్షించాలని కోరుతున్నారు.

# 1వ వార్డు సమస్యలు పరిష్కరించాలి బీజేపీ నాయకులు



**కల్వకుర్తి, నేటిధాత్రి:**
కల్వకుర్తి పట్టణంలో ఒకటో వార్డులో బిజెపి నాయకులు మార్నింగ్ వాక్ లో అక్కడి ప్రజలు కలవగా అక్కడి ప్రజలు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లారు.హైదరాబాద్ రోడ్డు నుంచి బచ్చన్ స్కూల్ వెళ్లే దారిలో గంగాధర్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కావాలని 15 సంవత్సరాలుగా అండర్ డ్రైనేజ్ నిర్మాణం అయినప్పటికీ మురికి కాలువల నిర్మాణం కాలేదు తక్షణమే పనులు నిర్మించాలని కోరారు.ఒకటవ వార్డు బచ్చన్ స్కూల్ ముందు ఉన్న ఇండ్ల మధ్యలోకి వర్షపు నీరు మురికి నీరు నిలుచుచున్నవి అట్టి నీరుని బయటకు పోకుండా పక్క ల్యాండ్ వాళ్లు ఇల్లు నిర్మాణం చేయడం జరిగింది అందువలన వర్షపు నీరు మురికి నీరు అక్కడికి చేరుకొని చెరువుల వలె తలపిస్తుంది ఇండ్లలోకి వర్షపు నీరు మురికి నీరు పాములు ఇతరతర జీవరాసులు ఇండ్లలోకి రావడం జరుగుతుంది తద్వారా ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.ఒకటో వార్డు లో గల వాసవి రైస్ మిల్ ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు కలవు అట్టి పైప్ లు వృధాగా ఉన్నందున తక్షణమే అక్కడ డ్రైనేజీ పనులు ప్రారంభించవలసిందిగా భారతీయ జనతా పార్టీ నాయకులు కల్వకుర్తి మున్సిపల్ ఏఈఈ షబ్బీర్ అహ్మద్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గ్నోన్జు బాబిదేవ్, సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి,నరె%శ%డ్ల శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్, గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కి ఆర్థిక సహాయం



**మందమర్రి, నేటిధాత్రి**
ఈ రోజు మందమర్రి పట్టణంలో ని 24 వ వార్డు విలేజ్ మందమర్రి లోని ఆటో డ్రైవర్ బైర్నేని పోషం గారి తల్లి గారు చనిపోయి ఈ రోజు దశ దిన కర్మ లకు హాజరై 50 కిలోల బియ్యం 2016/- రెండు వేల పదహారు రూపాయలను ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మొయ్య రాంబాబు ,ఆటో డ్రైవర్ల సమక్షంలో వారి కుటుంబనికి అందజేసిన ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు బండి సదానందం యాదవ్ గారు

# గోవిందరాజుల దేవాలయ ప్రాంతంలో అగ్నిప్రమాదం దురదృష్టం



- అగ్ని ప్రమాదాన్ని సకాలంలో నివారించిన తిరుపతి విపత్తు నివారణ,
- అగ్నిమాపక అధికారులు , సిబ్బందికి అభినందనలు.

నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష

**తిరుపతి(నేటి ధాత్రి)**
తిరుపతి గోవిందరాజల దేవాలయ ప్రాంతంలోని సన్నిది వీధిలో అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరం. ప్రమాదం చోటు చేసుకున్న సన్నిది ప్రాంతాన్ని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డా శిరీష సందర్శించారునగర పాలక సంస్థ విపత్తు నివారణ, అగ్ని మాపక శాఖ అధికారి శ్రీనివాస రావుతో కలిసి అగ్ని ప్రమాదానికి గురైన షాపును మరియు సన్నిది వీధిలో ఉన్న ఇతర షాపులను సందర్శించి ఘటన కారణాలను అడిగి తెలుసుకున్నారు.షాపు నిర్వాహకులు అగ్నిప్రమాద శాఖ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం వద్దు ఆలయ ప్రాంతంలో భక్తుల సందర్శన ఉంటుంది కనుక ఈ ప్రాంతంలో ఉన్న షాపులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**సమగ్ర నివేదిక ఇవ్వాలని విపత్తు నివారణ అగ్ని మాపక శాఖకు ఆదేశం.**

రాత్రి జరిగిన అగ్ని ప్రమాదాన్ని సకాలంలో నివారించిన తిరుపతి విపత్తు నివారణ అగ్ని మాపక అధికారులను, సిబ్బందిని మేయర్ అభినందించారు. అదే సమయంలో గోవిందరాజుల దేవాలయ ప్రాంతంలో జరిగిన ఘటన నేపథ్యంలో నగరంలోని కీలక ప్రాంతాల లో ఉన్న షాపులలో నిబంధనలు పాటించే విధంగా చూడాలని మొత్తం నగర పరిధిలో వాస్తవ పరిస్థితితులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తిరుపతి నగరం శ్రీవారి భక్తులు సందర్శించే ప్రాంతం కనుక ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. షాపు నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చైతన్యం కల్పించాలని అదే సమయంలో నిబంధనలు పాటించే విషయంలో రాజీ ధోరణి ఉండకూడదన్నారు. అగ్ని ప్రమాదానికి గురి అయిన షాపుతో సహా మొత్తం పరిస్థితి పై నివేదిక ఇవ్వాలని నగర పాలక సంస్థ విపత్తు నివారణ శాఖను ఆదేశించారు.

# అంత్యక్రియలకు హాజరై పాడే మోసిన ఎమ్మెల్యే జిఎస్ఆర్

**భూపాలపల్లి నేటిధాత్రి**
భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని లక్ష్మీ నగర్ 22వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ ముంజల రవీందర్ తండ్రి ఐలయ్య అనారోగ్య పరిస్థితులతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అంత్యక్రియలకు హాజరై పాడే మోసినారు అనంతరం మాజీ కౌన్సిలర్ ముంజాల రవీందర్ కు మనోధైర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ముంజాల రవీందర్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ పిసిసి



మెంబర్ చల్లూరి మధు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుర్ర కొమురయ్య మాజీ జెడ్పిటిసి పులి తిరపతి రెడ్డి అంబాల శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# నిరుద్యోగులను నిరాశపరిచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మొగుళ్ళపల్లి నేటి ధాత్రి**
మండల కేంద్రంలో బి ఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుసీనియర్ నాయకులు దేవునూరి కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ఇదిగో పథకం అదిగో పథకం అని ప్రజలను మోసం చేస్తూ ప్రజా ప్రభుత్వం కాలయాపన గడుపుతూ యువతకు నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పేరుతో దరఖాస్తులు తీసుకొని మూడు నెలలు గడిచిన ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల యువత జేబులు చిల్లుపరిచి ఇన్కమ్,క్యాస్ట్, రెసిడెన్సి సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు గురిచేసి దరఖాస్తులు పెట్టుకొని మూడు నెలలు గడిచిన ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా కాలం వెళ్లబుచ్చుతూ యువతరాన్ని నిరుద్యోగులను నిరాశపరిచే దిశగా ప్రభుత్వ పాలన



కొనసాగుతుందని వెంటనే వారు ఇచ్చిన హామీల్లో భాగంగా రాజీవ్ వికాస్ పేరుతో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు .

# ఇంటి పైకప్పు సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**బెల్లంపల్లి నేటిధాత్రి**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలో ఓ ఇంటి పైకప్పు సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి కందుకూరి తిరుపతి అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి, తన కుటుంబ సభ్యుల అంగీకారంతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తన నేత్రాలు దానం చేసిన కందుకూరి తిరుపతి.







# ప్రజలకు సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించొద్దు

**తిరుపతి, (నేటి ధాత్రి):**
ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించకుండా త్వరితగతిన ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో భాగంగా గురువారం ఉదయం రెండవ వార్డులోని రాజీవ్ గాంధీ కాలని, గొల్లవాని గుంట, లీలామహల్ సమీపంలోని మధురానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సి.సి.రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, తవ్వి అలాగే వదిలేసిన రోడ్లు పూడ్చాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. మౌలిక



వసతుల కల్పనలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు సరైన సమయంలో సరఫరా చేయడం వంటివి అక్కడిక్కడే పరిష్కరించాలని అన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, తిరిగి పిర్యాదులు రాకుండా మరమ్మత్తులు చేయాలని అన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,ఏసిపి బాలాజి , డి.ఈ.లు రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న నమస్తే తెలంగాణ పత్రిక పై చర్యలు తీసుకోవాలి



**ఏటూరునాగారం, నేటి ధాత్రి**
కన్నాయిగూడెం మండల కేంద్రము నందు నాయకులతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేయగా మండల అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా గారు మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు గారు హాజరై మాట్లాడుతూ గత రెండు రోజులుగా నమస్తే తెలంగాణ పేపర్ లో ఇంకా కొన్ని టీవీ ఛానల్ లో మంత్రి సీతక్క గారి మీద ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి మీద పని కట్టుకుని తప్పుడుప్రచారాలు ,నిరాధారమైన ఆరోపణలు చేస్తూ శునకానందం పొందుతున్నారని అన్నారు. గతంలో ములుగు నియోజకవర్గం లో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక ఎక్కడ పడితే అక్కడ తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదని , గత మూడు రోజులుగా బిఆర్ ఎస్ సొంత పత్రిక అయిన నమస్తే తెలంగాణ పత్రికలో ప్రచురిస్తున్న తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉండే మా నాయకుడు అశోక్ గారి మీద (తుపాకీ రాముడు) అనే నాగన్న పేరుతో ఇష్టం వచ్చిన రీతిలో వార్తలు రాసిన నమస్తే తెలంగాణ పత్రిక యాజమాన్యం తక్షణమే మా మంత్రీ సీతక్క గారికి , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక ఆదివాసి ముద్దుబిడ్డ అయిన సీతక్క గారు మంత్రీ అయినందుకు ఓర్చుకోలేక ఇలా చిల్లర రాజకీయాలు చేస్తూ పూట గడుపుతున్నారు అని ఎద్దేవా చేశారు. మీరు ఎన్ని కుట్రలు చేసిన రానున్న స్థానిక ఎన్నికలలో విజయం కాంగ్రెస్ పార్టీ దే అవుతుందని కొనియాడారు.గతంలో బిఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి , స్థానిక జెడ్పీటీసీ , జెడ్పీ చైర్మన్ కానీ ఒకసారి సందర్శించారా సీతక్క గారు మంత్రి అయిన కూడ మన ఇంటి ఆడపడుచు లాగ ఏ ఇంటికి ఆపద వచ్చిన నేనున్న అని భరోసా ఇచ్చే నాయకురాలు సీతక్క. ప్రజా సమస్యలు ప్రభుత్వానికి సూచన చేసే విధంగా ఉండాలి తప్ప , ప్రజా నాయకులపైన దృష్ప్రచారం చేస్తూ చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ పై బురదల్లే ప్రయత్నం మానుకోవాలి

**మహాదేవపూర్, నేటిధాత్రి**
బిజెపి పార్టీ బీసీలను మోసం చేసిందని ఇటీవల బీసీ సంఘం డివిజన్ నాయకుడు విజయగిరి సమ్మయ్య ఆరోపణలు చేయడం బిజెపి పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయడమేనని అటువంటి వ్యాఖ్యలు చేయడం వెంటనే మానుకోవాలని బిజెపి మహాదేవపూర్ సీనియర్ నాయకుడు కన్నెబోయిన ఐలయ్య యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ.... ఇటీవల బీసీ సంఘం డివిజన్ నాయకుడు విజయగిరి సమ్మయ్య బిజెపి పార్టీ పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బిజెపి పార్టీ అన్ని కుల,మత, సంఘాలను కలుపుకుపోయే పార్టీగా రాష్ట్రంలోనే కాకుండా దేశం నలుమూలల అవతరించిందని అన్నారు. బిజెపి పార్టీపై బూరదల్లే ప్రయత్నం కొన్ని దుష్టశక్తులు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. బీసీలకు పెద్దపీట వేసిన పార్టీయే బిజెపి పార్టీ అని, ఒక బీసీ బిడ్డను దేశానికే ప్రధానమంత్రిగా చేసినటువంటి ఘనత బిజెపి పార్టీ కే దక్కుతుందని గుర్తు చేశారు. అంతేకాకుండా గతంలో రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసినటువంటి బండి సంజయ్ ఒక బీసీ బిడ్డ కాదా....? అని ప్రశ్నించారు. పార్టీ ఎక్కడ కూడా రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీలను చేస్తామని హామీ ఇవ్వలేదని అన్నారు. సంఘాల పేరుతో పబ్బం గడుపుకునే కొంతమంది నాయకులు బిజెపి పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ఆలోచనలు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. మీరు పని చేసే పార్టీలో ఎంత మంది బీసీ బిడ్డలు గ్రామస్థాయి నుండి మొదలుకుంటే రాష్ట్ర స్థాయి వరకు వారికి



అవకాశం కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీ పార్టీలో రాష్ట్ర అధ్యక్షుడు గాని, వర్కింగ్ ప్రెసిడెంట్ గాని, కనీసం మండలి చైర్మన్ గానైనా బీసీలకు అవకాశం కల్పించారా అని ప్రశ్నించారు. బిజెపి పార్టీకి నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులైన రామచంద్ర రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా ల్యాప్టాప్ ల పంపిణీ

**కల్వకుర్తి, నేటి ధాత్రి:**
నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండలో గురువారం మారుతున్న డిజిటల్ ప్రపంచంతో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సన్నద్ధం చేసేందుకై తన వంతు సహకారంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ఉచిత ల్యాప్టాప్ ల పంపిణీ కార్యక్రమం.. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా (ఎనిమిది) ల్యాప్టాప్ ల అందజేసిన చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...మారుతున్న డిజిటల్ ప్రపంచంతో పోటీగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా సన్నద్ధం కావాలని, వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించి,వారిలోని ప్రతిభను ప్రోత్సహించి,వారిలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాడానికి తన వంతు ప్రయత్నంగా ల్యాప్టాప్ లను అందజేస్తున్నాని, డిజిటల్ యుగంలో విద్యార్థులు మరింత సమగ్రమైన,మెరుగైన విద్యను పొందడానికి డిజిటల్%డ% కంప్యూటర్



తరగతులు సహాయపడుతాయని,విద్యార్థులు కంప్యూటర్ కోడింగ్ లాంటి తదితర కొత్త విషయాలపై పాఠశాల దశలోనే అవగాహన కల్పించాలని,కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగాలని తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...మా పాఠశాలకు ఎలాంటి సహాయం అడిగిన వెంటనే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పందించి, సహాయ సహకారాలు అందిస్తున్నారని,గతంలో విద్యార్తులకు వాష్ రూమ్స్ విషయంపై స్పందించి వెంటనే ఒక లక్ష రూపాయలతో వాటికి మరమత్తులు చేయించారని,అలాగే ఈరోజు మా విద్యార్థులు అడిగిన వెంటనే ఉచితంగా ల్యాప్టాప్ లను అందించి అన్ని విధాలుగా మా పాఠశాలను సహాయ,సహకారాలు అందిస్తూ మా విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని,వారికి మా పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు...ఈ కార్యక్రమంలో...పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం, ఉపాధ్యాయులు మురళితో, సీనియర్ నాయకులు దశరథ్ నాయక్,లాలూ నాయక్, నర్సింగ్,రమేష్,రఘు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్, యాదవ్,రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మెకానిక్ డే దినోత్సవం

**మందమర్రి, నేటిధాత్రి**
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ప్రపంచ మెకానిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జూలై 3న జరుపుకుంటారు. మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో మెకానిక్ యూనియన్ సభ్యులందరూ కలిసి జెండా ఎగరవేసి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమర్రి యూనియన్ అధ్యక్షుడు చిరుత మల్లేష్, యూనియన్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఆయన మాట్లాడుతూ..ఈ రోజున, వాహనాలు, యంత్రాలు మరియు ఇతర సాంకేతిక పరికరాలను సరిచేయడంలో నిర్వహించడంలో నైపుణ్యం కలిగిన మెకానిక్ల కృషిని, ప్రాముఖ్యతను గుర్తిస్తారు. ఆ మెకానిక్స్ డేను జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యత మెకానిక్ల పాత్రను గుర్తించడం. వాహనాలు,యంత్రాలు సజావుగా పనిచేయడానికి మెకానిక్ల





కృషి ఎంతో అవసరం.ప్రపంచవ్యాప్తంగా ఉన్న మెకానిక్ల కృషిని గుర్తించి, అభినందించడానికి ఈ రోజున జరుపుకోవడం జరుగుతుందని మెకానిక్స్ రోజు అనేది సాంకేతిక పరిజ్ఞానం మెకానికల్ నైపుణ్యాల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. సమాజానికి సేవనందించే విధంగా మెకానిక్ సేవలు మన జీవితాలను సులభతరం చేస్తాయిని మన కృషి లేకుండా మనం వాహనాలను లేదా ఇతర యంత్రాలను సరిగ్గా ఉపయోగించలేముని ఈరోజు మెకానిక్లకు అందరికీ ధన్యవాదాలు తెలుపుదాంఅని మన జీవితాలను సులభతరం చేయడానికి చేసే కృషిని గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రోజు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి ముత్యం పల్లి భాస్కర్, మర్రి రాము,మెరుగు కిషన్,కస్తూరి సత్యం, కుమార్,ఓ శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్,సురేష్, మున్నా,ఓదెలు,శ్రీను, జగదీష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు కృతిమ అవయవాలు పంపిణీ చేసిన

▶▶ కేంద్ర సహాయ శాఖ మంత్రి రామ్ దాస్ అథవాలే

**పుంగనూరు, (నేటిధాత్రి)**
భారత సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ ఆధ్వర్యం లో భారత ప్రభుత్వ సంస్థ అలింకో, చే చిత్తూరు పివి కె,ఎన్, గ్రౌండ్ నందు గురువారం విభిన్న ప్రతిభా వంతులు, వయోవృద్ధులకు కృత్రిమ అవయవాల పంపిణీ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ కేంద్ర సహాయ మంత్రి రామ్ దాస్ అథవాలే చిత్తూరు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు హాజరయ్యారు అనంతరం విభిన్న



ప్రతిభావంతులకు కృతిమ అవయవాల వారి చేతుల మీదుగాపంపిణీ చేయడం జరిగిందని వారు అన్నారు, ఈ కార్యక్రమము లో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ చల్లా రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తన కూతుర్లు మౌనిక, మానస

**కొడిమ్యాల (నేటిధాత్రి ):**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న మోటం రిసిక (నాలుగవ తరగతి) గత కొద్దీ రోజుల క్రితం చేపలు పట్టడానికి వెళ్లినా రిషిక తండ్రి మోటం తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. రిసిక తల్లి మోటం రూప ఎంతో కష్టపడుతూ పిల్లలను పెంచుతోంది. ఆమె కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న తిప్పాయపల్లి ప్రైమరీ పాఠశాల హెచ్ఎం సిహెచ్ సత్యం, విదేశాల్లో ఉన్న తన కూతుర్లు మౌనిక, మానసలకు ఈ ఘటన వివరించారు. వారు వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో 20వేల రూపాయలను మోటం రిసిక పేరుపై పోస్ట్ ఆఫీస్లో ఫిక్స్డ్ డిపాజిట్ చేయించమని తెలిపారు. దానిని సత్యం స్వయంగా చేయించారు.ఈ సందర్భంగా సత్యం గారు మాట్లాడుతూ, గతంలో మా కూతుళ్లు తల్లిదండ్రులను కోల్పోయిన అనాధలైన చిన్నారులకు కూడా 30 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇప్పుడు కూడా రిసిక కుటుంబానికి తగిన భరోసా ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో తిప్పాయపల్లి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మౌనిక, మానస నోట్బుక్స్, పెన్నులు, పెన్లు పంపించారని తెలిపారు.ఈ మానవతా సేవను గ్రామస్థులు ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ఈనెల 9న కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి నేటిధాత్రి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఏఐసీసీ టియు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కన్నూరి దానియల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెలో కార్మికు లంతా ఐక్యంగా పాల్గొనాలి, కార్మికుల ను బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి.కాంట్రాక్ట్ కార్మి కులకు కనీస వేతనం రూ.26,000/లుగాని నిర్ణయించాలి. కేంద్ర ప్రభుత్వ౦ంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరా దు. ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చెయ్యాలి. అసంఘటితరంగ కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్'ను ప్రవేశపెట్టాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్ నిధుల కేటాయింపు పెంచాలి. ఈ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలి.అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం లాంటి స్కీమ్ వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు





# నేటిధాత్రి

తెలుగు వార్తా పత్రిక



శుక్రవారం 04-07-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 84 రూ॥ 6.00

## నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలంగాణ గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444






మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం

### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

### విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# వృధా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం



- తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు
- దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా
- 200 టీఎంసీల వృధా జలాల్లో బనకచర్లకు ప్లాన్
- వృధా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు
- జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు
- సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత
- మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం
- కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు

**కుప్పం, నేటిధాత్రి:**
తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృధృగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహా లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నా మని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం. అయితే, వాణిజ్య పంటల్లో ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం ఒక్క బిడ్డకే అమ్మఒడి ఇచ్చింది. ఎంత మంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాం' అని సీఎం తెలిపారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం తమది అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయి. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా మేం చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు కూడా వెళ్లాం. ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి




**డెస్క్,నేటిధాత్రి:**
పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తు న్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త
### టీచర్ ప్రమోషన్ల గిర్ష్ట వయోపరిమితి పెంపు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడి టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్లు దాటిన హెల్పర్లకు ప్రయోజనం చేకూరనుంది. సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్యలో 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లు ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. టీచర్లుగా ప్రమోషన్ పొందాలి అనుకునే అంగన్వాడి హెల్పర్ల గరిష్ట వయసును 50 ఏళ్లకు పెంచే ఫైలుపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



సంతకం చేసింది. త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి సీతక్కకు అంగన్వాడి యూనియన్ లు ధన్యవాదాలు తెలిపారు.



- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ తయారీ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్


# పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ

**రంగారెడ్డి,నేటిధాత్రి:**
హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.

'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు.

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ ద్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.

'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ ద్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును

స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం



వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

# బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం



**హైదరాబాద్, నేటిధాత్రి:**
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బీసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బీఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి-బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైరదాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999